TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం జనవరి 19, 2026 | సంపుటి :01 | సంచిక :04 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

# 'మహా జంగిల్ రాజ్'

## కు ముగింపు పలుకుతాం: ప్రధాని మోదీ



- మహా జంగిల్ రాజ్‌కు ముగింపు: గతంలో బిహార్‌లో 'జంగిల్ రాజ్ణను ఎలాగైతే ఎదుర్కొన్నారో, అదే విధంగా 2026 ఎన్నికల్లో బెంగాల్‌లోని లిలి'మహా జంగిల్ రాజ్ణలిలికు ప్రజలు ముగింపు పలుకుతారని మోదీ ధీమా వ్యక్తం చేశారు.
- అవినీతి మరియు బంధుప్రీతి: మమతా బెనర్జీ పాలనలో రాష్ట్రం అవినీతి, బంధుప్రీతి మరియు బుజ్జగింపు రాజకీయాలకు నిలయంగా మారిందని విమర్శించారు.
- కేంద్ర పథకాల నిలిపివేత: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు.
- జాతీయ భద్రత - చొరబాట్లు: టీఎంసీ తన రాజకీయ లబ్ధి కోసం చొరబాటుదారులకు మద్దతిస్తూ దేశ భద్రతను ప్రమాదంలో నెట్టేస్తోందని మండిపడ్డారు. భాజపా అధికారంలోకి వస్తే సరిహద్దుల వద్ద చొరబాట్లను అడ్డుకుంటామని, అక్రమ వలసదారులను తరిమికొడతామని హామీ ఇచ్చారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. మమత పాలనలో బెంగాల్‌లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు. వీరితో విసిగిపోయిన ప్రజలు భాజపా వైపు చూస్తున్నారన్నారు. బిహార్‌లో జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పినట్లే.. 2026 ఎన్నికల్లో 'మహా జంగిల్ రాజ్'కు ముగింపు పలుకుతామన్నారు. సింగూర్‌లో నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పేజి 2లో

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

### అత్యవసర ల్యాండింగ్



- ప్రమాద గంట: ఢిల్లీ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని బాగ్‌డోగరాకు 238 మంది ప్రయాణికులతో బయల్దేరిన ఇండిగో విమానంలో ఈ ఘటన జరిగింది.
- బెదిరింపు నోట్: విమానం గాల్లో ఉన్న సమయంలో, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు రాసి ఉన్న నోట్‌ను సిబ్బంది గుర్తించారు.
- తక్షణ స్పందన: పైలట్లు వెంటనే లఖ్‌నవూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఒుజ)ని సంప్రదించి అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి కోరారు.

2లో

## ధర్మంతోనే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుంది: మోహన్ భాగవత్



ధర్మంతోనే భారత్ విశ్వగురువు గా ఎదుగుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధినేత మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరమని చెప్పారు. ముంబయిలో నిర్వహించిన 'విహార్ సేవక్ ఉర్జా మిలన్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."ధర్మం అనే సూత్రంపై ప్రతి విషయం ఆధారపడి ఉంది. ఇదే ప్రపంచాన్ని నడిపిస్తోంది.

పేజి 2లో

## మేడారంలో కొనసాగుతోన్న తెలంగాణ మంత్రివర్గ సమావేశం



మేడారం: సమ్మక-సారలమ్మ మహా జాతర నేపథ్యంలో ములుగు జిల్లా మేడారంలోని హరిత హెూటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. 22 అంశాలపై భేటీలో చర్చిస్తున్నారు. హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ సమావేశం కావడం ఇదే తొలిసారి. కేబినెట్ బేటీకి ముందు.. మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పరిశీలించారు. సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాలు, ఏఐ టెక్నాలజీ పనితీరును పర్యవేక్షించారు. మేడారం మహా జాతర భద్రతా ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..: సీఎం రేవంత్‌రెడ్డి

- చారిత్రక పోరాటం: దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పోరాడారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.
- భూసంస్కరణలు: "దున్నేవాడిదే భూమి" అని కమ్యూనిస్టులు నినాదం ఇస్తే, దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.
- సాయుధ పోరాటం: నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలర్పించిన 4 వేల మంది వీరులను ఆయన స్మరించుకున్నారు.




మిగతాది 2లో

## రోహిత్ 'పట్టు' తప్పుతోంది.. మూడు వన్డేల్లోనూ ఒకేలా..



2లో

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ



2లో

## ఈనెల 25న తిరుమలలో రథసప్తమి..

### తితిదే విస్తృత ఏర్పాట్లు



2లో

# కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు: భట్టి విక్రమార్క

- ప్రజా సేవకే ప్రాధాన్యత: తాను రాజకీయాల్లోకి వచ్చింది ఆస్తుల సంపాదన కోసం కాదని, రాష్ట్ర ఆస్తులను కాపాడి పేదలకు పంచడమే తన లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- నైనీ బొగ్గు బ్లాక్ వివాదం: నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఒక పత్రికలో వచ్చిన కథనాలు పూర్తిగా "కట్టుకథలు" అని కొట్టిపారేశారు. ప్రజలను మభ్యపెట్టడానికే ఇలాంటి అడ్డగోలు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.




2లో

## భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు: డి.రాజా



ఖమ్మం: సీపీఐ ప్రస్థానం ఎన్నో త్యాగాలతో మొదలైందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.

పేజి 2లో

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 19, 2026

# సంపాదకీయం

## బొగ్గు కోసం... నీచ కథనం!

అసలేం జరిగింది? ఎన్టీవీ జర్నలిస్టులను పోలీసులు అరెస్టు చేయడానికి కారణమేమిటి? గతంలో ఎన్నడూ లేనంతగా అఖిల భారత సర్వీసు అధికారులు సదరు చానల్‌పై చర్యలు తీసుకోవాలనేంత పట్టుదల ఎందుకు ప్రదర్శిస్తున్నారు? మంత్రి కోమటిరెడ్డిని, మహిళా ఐఏఎస్ అధికారులను ఈ వివాదంలోకి ఎన్టీవీ లాగడం వెనుక ఏం జరిగింది? ఈ వ్యవహారంలో మీడియా హద్దులు దాటిందా? ఈ మొత్తం వ్యవహారానికి సింగరేణి సంస్థకు చెందిన నైనీ బొగ్గు బావి నుంచి బొగ్గు తవ్వకానికి సంబంధించిన టెండర్ కారణమా? భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శిస్తున్నట్టుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మీడియాను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదా? లేక మీడియానే ప్రభుత్వాన్ని లొంగదీసుకొనే ప్రయత్నం చేసిందా? ఈ వ్యవహారంపై బయట జరుగుతున్న ప్రచారమేమిటి? తెర వెనుక జరిగిందేమిటి? వ్యాపార ప్రయోజనాలకోసం మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమర్థనీయమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించాలంటే అసలేం జరిగిందో తెలుసుకోవాలి! ఎక్కడో ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ కోసం టెండర్లు పిలవడమేమిటి? ఆ టెండర్ల ఖరారులో జాప్యం జరగడమేమిటి? ప్రతిగా ఎన్టీవీలో ఒక అనైతిక కథనం ప్రసారం అవడమేమిటి? ఇందులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర ఏమిటి? ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రంగంలోకి ఎలా వచ్చారు? ఈ వ్యవహారం గురించి తెలిసి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉండిపోవలసి వచ్చింది? అని ప్రశ్నించుకుంటే మళ్లీ నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారమే మూల కారణమని స్పష్టమవుతుంది.

నైనీ బ్లాక్ నుంచి బొగ్గు తవ్వి తీసే కాంట్రాక్టు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు కూడా వివాదాస్పదమైంది. అప్పట్లో అదానీని ముందుపెట్టి ప్రతిమా శ్రీనివాస్‌కు చెందిన సంస్థకు ఈ కాంట్రాక్టు కట్టబెట్టాలని కేసీఆర్ ప్రభుత్వం యోచించింది. దీంతో అప్పట్లో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోరాటం చేశారు. తన సోదరుడికి చెందిన సుశీ హైటెక్ కంపెనీకి సదరు టెండర్‌లో పాల్గొనే అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన ఎంపీగా రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఫిర్యాదులు చేశారు. దీంతో అప్పట్లో ఆ టెండరు ఖరారు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం జరిగింది. ప్రతిమా శ్రీనివాస్‌ను దృష్టిలో పెట్టుకొని తయారు చేసిన టెండర్‌ను రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మళ్లీ నైనీ బ్లాక్ వ్యవహారం తెర మీదకు వచ్చింది. ఇప్పుడు ఈ టెండర్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి ఆసక్తి చూపుతున్నారని... తాము తెరమీదకు తెచ్చిన సంస్థకు టెండర్ దక్కేలా టెండర్ నిబంధనలు రూపొందించారని అధికారులు చెబుతున్నారు. టెండర్‌లో పాల్గొనే సంస్థలు సదరు బొగ్గు బ్లాక్‌ను సందర్శించాలన్న వింత నిబంధనను విధించారు. బొగ్గు బ్లాక్‌ను ఎవరైనా సందర్శించవచ్చు కదా? అదేమి నిబంధన? క్షేత్ర స్థాయి పరిస్థితులు, ఓవర్ బర్డెన్ ఎంత అనేది నిర్ణయించుకోకుండా ఏ కంపెనీ అయినా రేట్ ఎలా కోట్ చేస్తుంది? అయినా, ఫీల్డ్ విజిట్ చేసి ఉండాలన్న నిబంధన విధించడం హాస్యాస్పదం కాదా? అస్మదీయులకు మాత్రమే టెండర్‌లో పాల్గొనే అవకాశం కల్పించడానికే ఇటువంటి సిల్లీ నిబంధన విధించారని చిన్న పిల్లల్ని అడిగినా చెబుతారు.

దీంతో మేఘా ఇంజనీరింగ్ కంపెనీని రంగంలోకి దించారు. మైనింగ్‌లో అనుభవం లేని మేఘా ఇంజనీరింగ్ కోసమే ఫీల్డ్ విజిట్ అనే నిబంధనను పెట్టారని అధికారులు చెబుతున్నారు. ఎన్టీవీ యజమాని చౌదరి అల్లుడికి చెందిన వెన్సర్ కంపెనీకి కూడా అర్హత లేనందున మేఘా, వెన్సర్‌లను కలిపి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటుచేశారు. ఈ దశలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగప్రవేశం చేశారు. తన సోదరుడికి చెందిన సుశీ హైటెక్ కంపెనీకి ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయవలసిందేనని ఆయన పట్టుబట్టారు. సుశీ హైటెక్ కంపెనీకి సర్టిఫికెట్ జారీ అయితే పోటీ ఏర్పడుతుంది. తమ స్కెచ్ అమలు కాదని భావించి ఒక అనైతిక కథనం వండి వార్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడి కంపెనీని పోటీ నుంచి తప్పించడానికి చేసిన ఈ ప్రయత్నాలు ఫలించలేదు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇదే బొగ్గు బ్లాక్ కోసం ప్రధాన మంత్రిని సైతం కలిసి టెండర్లు రద్దు చేయించిన అనుభవం ఉన్న వెంకటరెడ్డి ఇప్పుడు కూడా సదరు బొగ్గు బ్లాక్ కోసం పట్టుబడుతున్నారు. దీంతో వివాదం రేవంత్‌రెడ్డి వద్దకు చేరింది. ఇదంతా కొంప ముంచే వ్యవహారంలా ఉందని భావించిన ముఖ్యమంత్రి సదరు టెండరును ఖరారు చేయకుండా వాయిదా వేయించారు. ఆ వెంటనే నల్లగొండ జిల్లాకు చెందిన ఒక మంత్రి రాసలీలలు అని ఎన్టీవీలో కథనం ప్రసారమైంది. దీంతో మంటలు అంటుకున్నాయి. రాజకీయం--వ్యాపారం-- జర్నలిజం అన్నీ కలగాపులగం అయ్యాయి.

వ్యవహారం ఇంత దూరం రావడానికి కూడా ఈ నిబంధనే కారణం. క్షేత్ర స్థాయి సందర్శన ఏ కంపెనీ అయినా చేయవచ్చు కదా? ఇంత సింపుల్ నిబంధన పెట్టారేమిటి? అనే సందేహం ఎవరికైనా కలుగుతుంది. అయితే ఇందులోనే తిరకాసు అంతా ఉంది. కావలసిన కంపెనీ వారికి మాత్రమే ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్‌ను అధికారులు జారీ చేస్తారు. తస్మదీయ కంపెనీలకు సర్టిఫికెట్ జారీ చేయరు. ఈ లొసుగును అడ్డుపెట్టుకొని కావాల్సిన కంపెనీకి నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించడానికి స్కెచ్ సిద్ధమైంది. అనుకున్నవన్నీ అనుకున్నట్టు జరగవు కదా! ఈ దశలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడైన అనిల్‌రెడ్డికి చెందిన సుశీ హైటెక్ కంపెనీ రంగంలోకి దిగింది. మైనింగ్ తవ్వకాల్లో ఈ కంపెనీకి అనుభవం ఉంది. పలు రాష్ట్రాలలో బొగ్గు తవ్వకాలు జరుపుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఒక్క కంపెనీకే టెండర్‌లో పాల్గొనే అర్హతలు ఉన్నాయి. అయితే, ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయడంలో అధికారులు తాత్సారం చేయడంతో సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్‌కు ఆ కంపెనీ ఒక విజ్ఞాపన పత్రం అందజేసింది. దీంతో సుశీ హైటెక్ కంపెనీకి కూడా ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయవలసిందిగా సదరు పత్రంపై సింగరేణి సీఎండీ ఎండార్స్ చేశారు. సీఎండీ ఆదేశాలు అమలైతే టెండర్లలో పోటీ ఏర్పడుతుంది. తాము అనుకున్న కంపెనీకి టెండర్ దక్కకపోవచ్చు అన్న ఉద్దేశంతో ఎన్టీవీని రంగంలోకి దించారు. ఈ వ్యవహారంలో ఎన్టీవీ ఎందుకు తలదూర్చిందన్న సందేహం కలగడం సహజం. ఈ టెండర్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందాలంటే పేరొందిన ఏదో ఒక కంపెనీ కావాలి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులకు మైనింగ్‌లో అనుభవం లేదు. ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి అల్లుడికి కూడా అనుభవం లేదు.

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

"మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం.. అవి ఎన్టీఆర్‌లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారు. తెదేపాను స్థాపించి సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు.. ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని తెదేపా కొనసాగిస్తోంది"అని బాలకృష్ణ అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.

## ఈనెల 25న తిరుమలలో రథసప్తమి..

మొదటి పేజీ తరువాయి

తిరుమల: సూర్య జయంతి సందర్భంగా ఈనెల 25న తిరుమఅబశ్రీశ్రీలలో రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. రథసప్తమి రోజు.. ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథసప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఆ పవిత్రమైన రోజున సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి వెలుగు ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమలకు వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు.

**వాహన సేవల వివరాలు**

ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు(సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) -- సూర్యప్రభ వాహనం
ఉదయం 9 నుంచి 10 గంటల వరకు -- చిన్నశేష వాహనం
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు -- గరుడ వాహనం
మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు -- హనుమంత వాహనం
మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు -- చక్రస్నానం
సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు -- కల్పవృక్ష వాహనం
సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు -- సర్వభూపాల వాహనం
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు -- చంద్రప్రభ వాహనం

## రోహిత్ 'పట్టు' తప్పుతోంది.. మూడు వన్డేల్లోనూ ఒకేలా..

మొదటి పేజీ తరువాయి

టీమ్ ఇండియాలో రోహిత్ శర్మ కు హిట్‌మ్యాన్ అనే పేరు ఉంది. తను అనుకుంటే ఎలాంటి బంతినైనా బౌండరీకి తరలించేంత సత్తా ఉంది. అదంతా తన బలంతోపాటు టైమింగ్‌తో చేస్తూ వచ్చాడు. అందుకే బౌలర్ ఎంత మంచి బంతి వేసినా బౌండరీకి దారిచూపించాడు. కానీ న్యూజిలాండ్ సిరీస్‌లో ఒకే తప్పు మళ్లీ మళ్లీ మూడు సార్లు చేశాడు. దీంతో రోహిత్ 'పట్టు' ఎందుకు తప్పుతోంది అనే చర్చ మొదలైంది.

న్యూజిలాండ్‌తో సిరీస్‌కి ముందు రోహిత్ శర్మ మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచుల్లో వరుసగా 75, 14, 57 పరుగులు చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియాపై సెంచరీ (121లి), అర్ధ సెంచరీ (73) ఉన్నాయి. అందుకే కివీస్ సిరీస్‌లో హిట్ మ్యాన్ షో చూద్దామని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. కానీ సిరీస్ ముగిసే సమయానికి 'ఏమైంది రోహిత్‌కి.. ఎందుకిలా ఔటవుతున్నాడు?' అని ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది.

కివీస్ సిరీస్ లో రోహిత్ స్కోర్లు చూస్తే మూడు మ్యాచుల్లో వరుసగా 26, 24, 11. ఈ మ్యాచుల్లో రోహిత్ షాట్ సెలక్షన్ బాగానే ఉన్నా.. బ్యాటు పట్టు తప్పుతోంది. మూడు మ్యాచుల్లో బంతి వేసే బౌలర్లు, పట్టే ఫీల్డర్ మారొచ్చు కానీ, ఒకేలా ఔటయ్యాడు. ప్రతిసారి షాట్ కొట్టేటప్పుడు చేతిలో బ్యాటు తిరిగిపోయింది. దాంతో పట్టు తప్పి.. టైమింగ్ కుదరక క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో జట్టులో స్థానంపై మరోసారి చెణుకులు మొదలయ్యాయి.

అయితే, ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్ని అర్థం చేసుకొని తనను తాను మర్చుకోవడంలో హిట్‌మ్యాన్ ఎప్పుడూ ముందుంటాడు. తన 'పట్టు'ను తిరిగి సాధించి తనేంటో నిరూపిస్తాడు. కాకపోతే వన్డేల్లో రోహిత్‌ని తిరిగి చూడాలంటే మరో ఆరు నెలలకుపైనే ఆగాలి. జులై 14 నుంచి ఇంగ్లాండ్ సిరీస్ మొదలవుతుంది. అప్పుడు టీమ్‌లోకి తీసుకుంటే తిరిగి ఇండియన్ జెర్సీ వేసుకుంటాడు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

మొదటి పేజీ తరువాయి

లఖ్‌నవూ: దిల్లీ నుంచి బెంగాల్‌లోని బాగ్‌డోగరా బయల్దేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. దీంతో వెంటనే విమానాన్ని లఖ్‌నవూలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 238 మంది ప్రయాణికులతో ఎయిరిండియా విమానం దిల్లీ నుంచి బాగ్‌డోగరాకు బయల్దేరింది. విమానం గాల్లో ఉన్న సమయంలో టాయిలెట్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై విమానంలో బాంబు పెట్టినట్లు రాసి ఉన్న బెదిరింపు నోట్‌ని సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు లఖ్‌నవూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. దీంతో లఖ్‌నవూ విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించేశారు. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. విమానాన్ని టెర్మినల్ ప్రాంతంలో ఉంచినట్లుగా అధికారులు తెలిపారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలను చేరడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## ధర్మంతోనే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుంది: మోహన్ భాగవత్

మొదటి పేజీ తరువాయి

ధర్మంతోనే భారత్ విశ్వగురువు గా ఎదుగుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధినేత మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరమని చెప్పారు. ముంబయిలో నిర్వహించిన 'విహార్ సేవక్ ఉర్జా మిలన్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

"ధర్మం అనే సూత్రంపై ప్రతి విషయం ఆధారపడి ఉంది. ఇదే ప్రపంచాన్ని నడిపిస్తోంది. ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పూర్వీకుల నుంచి భారత్ పొందింది. మతాన్ని ఆచరించి సత్యానికి కట్టుబడి ఉండే సాధువుల సూచనలను దేశం పాటిస్తోంది. దేశం విశ్వగురువుగా ఎదగాలంటే ధర్మమే అసలైన మార్గం. ఇలాంటి ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరం" అని మోహన్ భాగవత్ వ్యాఖ్యనించారు."ధర్మం అనే వాహనంలో ప్రయాణిస్తే ప్రమాదాలు ఎప్పటికీ జరగవు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, మనందర్ని అదే చోదక శక్తి నడిపిస్తోంది. దేశాలు లౌకికంగా ఉండవచ్చు కానీ.. ఏ జీవి కూడా ధర్మానికి అతీతంగా మనుగడ సాగించలేదు" అని మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు.

## 'మహా జంగిల్ రాజ్' కు ముగింపు పలుకుతాం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం చొరబాటుదారులకు మద్దతిస్తూ.. దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోందన్నారు. బెంగాల్ సరిహద్దులను కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వం కావాలన్నారు. బెంగాల్‌లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే మహిళలకు భద్రత

బెంగాల్‌లోని బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల్లో మహిళలపై లైంగిక వేధింపుల ఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు భద్రత అవసరమని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే ప్రజలకు రక్షణ, న్యాయం అందిస్తుందని అన్నారు.

## కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (మీుశ్రీశ్రీబ దీష్టుఁఅ ఎఱఅనెతీుఎుతీసు) అన్నారు. ఆస్తుల సంపాదన కోసమో.. వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి పేదలకు సమానంగా పంచడమే నా లక్ష్యం. సింగరేణి సంస్థ.. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచింది. దీనిపై కట్టుకథ, పిట్టకథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. నేను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కాబట్టి.. ఆయనపై ఉన్న కోపం నామీద చూపిస్తున్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను.ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గుగనులు ప్రజల ఆత్మగౌరవం. పదవుల కోసం కాదు.. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే.. మంత్రి కాదు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయి. ఓ ఛానల్ కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు: డి.రాజా

మొదటి పేజీ తరువాయి

డి.రాజా మాట్లాడుతూ.. "1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించింది. ఇండియాకు సంపూర్ణ స్వరాజ్యం కావాలని ఆరంభంలోనే సీపీఐ చెప్పింది. 1885లోనే కాంగ్రెస్ పార్టీ ఏర్పడింది. ఆ పార్టీ ఏర్పడి 140 ఏళ్లు గడిచాయి. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్, సీపీఐ కీలకపాత్ర పోషించాయి. స్వాతంత్ర్య సాధన కోసం సీపీఐ శ్రేణులు పోరాటం చేశాయి. ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదు. అప్పటి బ్రిటీష్ పాలకులతో ఆర్ఎస్ఎస్ చేతులు కలిపింది.పాలస్తీనాలో మారణహోమం జరుగుతోంది. వేల మంది అమాయకులను ఊచకోత కోస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా కలిసి పాలస్తీనాలో దారుణాలు చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హిట్లర్‌లా మారారు. నియంతలా మారి.. అన్ని దేశాలను బెదిరిస్తున్నారు. ప్రధాని మోదీ అమెరికా ముందు తలవంచారు. భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు" అని డి.రాజా అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ సమాచార కమిషన్‌కు చీఫ్ కమిషనర్ సహా నలుగురు కమిషనర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్‌చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: కమ్యూనిస్టు మిత్రులను స్ఫూర్తిగా తీసుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి.. పాశవికంగా వ్యవహరించిన ప్రభుత్వాలను పడగొట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న పాశవిక శక్తులను ఓడించడానికి ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దున్నివాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. రజాకార్లకు, నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడారు. ఆనాడు జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4 వేల మంది వీరులు అమరులయ్యారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా తలెత్తి నిలబడుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట ఖమ్మంలో ఈ సభ జరగడం హర్షణీయం.

బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే. భాజపా అంటే బ్రిటీష్ జనతా పార్టీ. విభజించు, పాలించు, పేదవాళ్లను అణగదొక్కాలని బ్రిటీషర్ల నుంచి వచ్చిన ఆలోచనతోనే... ఇవాళ మనల్ని అణచివేయాలని చూస్తోంది. ఆనాడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే.. ఇవాళ ఆ పథకాన్ని రద్దు చేశారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలుబొమ్మగా మారి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి..

మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం రద్దుతో మళ్లీ వలసలు మొదలవుతాయి. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడానికి, పేదల హక్కులు కొల్లగొట్టడానికి భాజపా 400 సీట్లు అడిగింది. కానీ, రాహుల్ గాంధీ, కమ్యూనిస్టులు ప్రజల దగ్గరకు వెళ్లి చెప్పడంతో.. 240 సీట్ల వద్దే ఆ పార్టీ ఆగింది. రాజ్యాంగాన్ని దెబ్బ తీసేందుకు మళ్లీ ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓటు హక్కును కేంద్రం రద్దు చేస్తోంది" అని సీఎం ఆరోపించారు.

# వసంత నగర్‌లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు....


**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని వసంత నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ, సీనియర్ నాయకులు జివిఆర్, గోపిశెట్టి రఘు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ డివిజన్ అధ్యక్షురాలు రజిత రామారావు చౌదరి, కిలారి బాబు, కొల్లి



సత్యనారాయణ, చావా శ్రీనివాసరావు, ఏకనారాయణ,పొడుగు అప్పారావు, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్,రాజు, జనార్ధన్, నాని,కమ్మ సంఘ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ కి ఘన నివాళు లు అర్పించారు.
పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఒక్కటై ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.
కార్యక్రమం మొత్తం జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తగా,ఎన్టీఆర్ ప్రాంగణం భావోద్వేగాలతో నిండిపోయింది.
ఎన్టీఆర్ గారి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ ఈ సందర్భంగా తెలిపారు.

# వీరుళ్ళమ్మ తల్లి ఆదాయానికి గండి?

» "పాట" లేకుండా "ఆట" స్వార్థపు నేత ధన దాహం బయట
» కాయ్ రాజా కాయ్- లక్షలాది రూపాయలు ఫట్



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా డెస్క్ (రాజమహేంద్రవరం):**
కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా ప్రసిద్ధిగాంచిన "అనపర్తి" వీరుళ్ళమ్మ తల్లి జాతర,తీర్థ మహోత్సవం ప్రతి ఏడాది సంక్రాంతి కి నాలుగు రోజుల పాటు కన్నుల పండువగా జరుగుతుంది. ఈ జాతర,తీర్థ మహోత్సవానికి ఏపీ నుండే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ వ్యాప్తంగా వ్యాపార,ఉద్యోగ రీత్యా ఎక్కడెక్కడో నివసిస్తున్న ఈ ప్రాంత ప్రజలు సంక్రాంతికి సొంత ఊరుకి చేరుకుని వీరుళ్ళమ్మ తల్లికి తమ మొక్కుబడి చెల్లించుకోవడం ఆనవాయితీ. నాలుగు రోజుల పాటు వేలాది మంది భక్తులు అనపర్తి రావడంతో కిక్కిరిసి పోయి రోడ్లన్నీ జనంతో కలకలలాడుతుంది. కాగా ఇవన్నీ ఒక ఎత్తయితే ఇక్కడ ఎన్నో ఏళ్ళుగా "స్కిల్ గేము(బాల్ ఆట) నిర్వహించడం అది ఏ రంగు మీద పడితే వారికి ఎవరు ఎంత పెడితే అంతా ఇవ్వడం ఒకే రంగు రెండు ఉన్న దాని మీద పడితే రెండొంతులు లేదా పూర్తిగా ఒకే రంగు పై పడితే మూడు రెట్లు ఇవ్వడం మిగిలిన రంగుల మీద పెట్టిన సొమ్ము నిర్వాహకులు తీసేసుకోవడ జరుగుతుంది. అయితే ఈ గేమ్ లో నూటికి 99 శాతం డబ్బులు పోగొట్టుకున్న వాళ్ళు మాత్రమే ఉంటారు. దీంతో నిర్వాహకులకు సుమారు నాలుగు రోజులకు కలిపి 20 లక్షల నుంచి 30 లక్షల పైనే లాభం గడించడం జరుగుతుంది. ప్రతి ఏడాది ఆలయ కమిటీ "స్కిల్ గేము కు పాట నిర్వహించడం అధిక సొమ్ము కు పాడిన వారికి స్కిల్ గేమ్ దక్కుతుంది. అయితే గతేడాది ఈ ఏడాది అధికార పార్టీకి చెందిన ఒక నేత ఏ పాట లేకుండా సుమారు 10 లక్షలు ఆలయ కమిటీ కి చెల్లించి మిగిలిన లక్షలాది రూపాయలు అప్పనంగా దొబ్బేస్తున్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు రూ.25 నుండి 30 లక్షలకు కూడా వెళ్ళిందని గతంలో స్కిల్ గేమ్ పాడుకున్న వ్యక్తులు చెప్పడం విశేషం. అటువంటిది పాట పెట్టనీయకుండా రాజకీయ పలుకుబడి ఉపయోగించి సుమారు కేవలం రూ. 10 లక్షల కే దక్కించుకుని ఎంతో ప్రసిద్ధి గాంచిన అనపర్తి వీరుళ్ళమ్మ తల్లి ఆదాయానికి గండి కొట్టారనే భక్తుల విమర్శలు దుమారం రేపుతున్నాయి. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇటువంటి పరిస్థితి లేదని కేవలం గత,ఈ ఏడాది మాత్రమే ఈ విధానం కొనసాగుతుండటం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో భక్తి, నమ్మకం తో ప్రజలు గ్రామదేవత వీరుళ్ళమ్మ తల్లికి పెద్ద ఎత్తున ముడుపులు, విరాళాలు చెల్లిస్తుంటే ఒక పార్టీ నేత మాత్రం రాజకీయం అడ్డుపెట్టుకుని అమ్మ వారి ఆదాయానికి భారీ ఎత్తున గండి కొట్టి పాపానికి ఒడిగడుతున్నారని శాపనార్థాలు పెడుతున్నారు. ఇటువంటి అమ్మవారి సంబరాలు జరిగేటప్పుడు గత విధానం పాటించాలని కొందరు ధన దాహంతో తమకే దక్కాలని రాజకీయ పలుకుబడి ఉపయోగించి అమ్మవారి ఆదాయానికి గండి కొట్టడం సరైన విధానం కాదని పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ

**జహీరాబాద్ భారతీయ వెలుగు జనవరి:18**
జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యుడు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు జహీరాబాద్ మండలంలోని
1. అల్గోల్
2.అర్జున్ నాయక్ తాండ
3.ఖాసీం పూర్ 4.హొతి (బి )
5.సత్వార్
6.మల్చేల్మా తాండ
7.రాయిపల్లి (డి ) గ్రామాలకు సంబంధించిన పన్నెండు చెక్కులకు గాను మొత్తం 440500 /-నాలుగు లక్షల నలభై వేయిల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ మండల సర్పంచులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి స్వయంగా





అందజేశారు కార్యక్రమంలో సర్పంచులు మచ్చేందర్ ,రాజు ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హీరు రాథోడ్ ,బిసి సెల్ అధ్యక్షుడు అమిత్



కుమార్,మాజీ సర్పంచులు,జగదీశ్,చందర్ చవాన్ ,విజయ్ ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు,చెంద్రకాంత్ రెడ్డి ,గులాబ్ సింగ్,విజేందర్ రెడ్డి ,పర్వేజ్ ,వీర్ శెట్టి ,సహీద్ , అల్గోల్ ఉపసర్పంచ్ శ్రీమతి బుజ్జమ్మ,హొతి బి ఉప సర్పంచ్ విష్ణు ,సత్వార్ ఉప సర్పంచ్ నాగేష్ ,రాయిపల్లి ఉప సర్పంచ్ స్వామిదాసు ,మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు,శ్రీకాంత్



బక్కన్న,వైస్ అధ్యక్షుడు,అనిల్ కుమార్,అల్గోల్ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తాహెర్ అలీ తదితరులు ఉన్నారు ...
ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుడు కొనింటి మాణిక్ రావు సహకారంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటామని తెలియజేసారు

# తెలంగాణ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ







**భారతీయ వెలుగు జనవరి 18**
18/01/2026న సమతా నాలెడ్జ్ సెంటర్, హైదరాబాద్ లో భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్రం TBSI వారు రూపొందించిన 2026 కాలమని ప్రజాకవి గాయకుడు, ప్రకృతి ప్రేమికుడు జయరాజ్ సార్, రిటైర్డ్ IAS ఆర్ సుబ్బారావు సార్,మాస్టర్ జి,ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ సత్యయ్య, బి ఎస్ ఐ స్టేట్ ప్రెసిడెంట్ పరంధాములు సార్,ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ సార్,ఆర్థిక కార్యదర్శి నర్సింలు, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ మర్పల్లి అశోక్ చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం జీవితంలో సంతోషంగా,సుఖంగా, శాంతియుతంగా,అహింస మార్గంలో జీవించడానికి తథగత సిద్ధార్థ గౌతమ బుద్ధుడు సూచించిన బౌద్ధ మార్గం,ఆధునిక కాలానికి ఎంతగానో మేలు చేస్తుందని,అబద్ధం, అన్యాయం,నేరం,మోసం,చెడు అలవాట్లకు దూరంగా ఉంచి సత్మార్గంలో నడవడానికి బుద్ధుడు ప్రవచించిన పంచ సూత్రాలు బోధిస్తున్నాయని,బౌద్ధం అనేది మతం కాదని అది ఒక జీవన విధానమని, ఆధునిక కాలంలో ప్రపంచంలో జరుగుతున్న అల్లర్లు,అలజడలు, అసాంఘిక కార్యకలాపాలు,యుద్ధాలు, మరణ కాండాల మూలంగా ప్రపంచం నేడు బుద్ధుడు సూచించిన శాంతి మార్గాన్ని కోరుకుంటుందని తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో చివరికి ప్రపంచంలో శాంతియుతమైన బౌద్ధ జీవన విధానమే నిలబడుతుందనీ ఈ సందర్భంగా వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో,బిఎస్ఐ ప్రతినిధులు సంజీవరెడ్డి,సురేందర్, నాగేందర్,అనంతయ్య లింగమయ్య,లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు మెంబర్ పల్లె నిఖిల గౌడ్‌ను సన్మానించిన ప్రణవ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నివాసం లో జమ్మికుంట మండలం కోరపెల్లి గ్రామానికి చెందిన పల్లె కుటుంబ సభ్యులు పల్లె లవ్ కుమార్ గౌడ్, విజయలక్ష్మి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కోరపెల్లి గ్రామంలో 11వ వార్డు మెంబర్‌గా గెలుపొందిన పల్లె నిఖిల గౌడ్ ని ఒడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన నిఖిల గౌడ్ గ్రామ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గ్రామ స్థాయి నాయకులు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పని చేయడం అభినందనీయమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి ఆద్యులు, అభివృద్ధికి చిరునామా ఎన్టీఆర్: ఎమ్మెల్యే నల్లమిల్లి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమానికి ఆద్యులు,అభివృద్ధికి చిరునామాగా నిలిచి, ముఖ్యంగా ఆనాడు ఇందిరాగాంధీ నిరంకుశ విధానాన్ని వ్యతిరేకిస్తూ దేశంలోని ప్రతిపక్షాలన్నిటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి దేశ రాజకీయాలు ఒక మలుపు తిప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అనపర్తి





మండలం రామవరం, పొలమూరు, చిన్న పొలమూరు ఎన్టీఆర్ మూలారెడ్డి నగర్ దేవస్థానం కాలనీలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అవినీతిరహిత పాలన అందించి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), మల్లిడి ఆదినారాయణ రెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని,సొసైటీ చైర్మన్ సత్తి సత్యనారాయణరెడ్డి (పొలమూరు), నల్లమిల్లి సుబ్బారెడ్డి, కర్రి చిన్నారెడ్డి, చింతా సురేష్ రెడ్డి ఇంకా పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై దాడులు, కూల్చివేతపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**
అనపర్తి నియోజకవర్గం లో హిందూ దేవాలయాలపై దాడులు, కూల్చివేతలు జరగడం పట్ల వైయస్సార్సీపి అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ ఔరంగజేబు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసేవాడని చరిత్రలో చదవడం జరిగిందని ఎమ్మెల్యే రూపంలో మరో ఔరంగజేబు హిందూ దేవాలయాల పట్ల ఏ విధంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారో మనం చూస్తున్నామని పేర్కొన్నారు. రామవరంలో అభయాంజనేయ స్వామి తూర్పు వైపు ప్రహరీ గోడ కూల్చి వేయించడం, రోడ్డుకు ఆలయానికి మధ్యనున్న ఫ్లోరింగ్ తవ్వించడం జరగడం తో పాటు ఆలయ కమిటీ సభ్యులను తనకు అనుకూలంగా మాట్లాడమని బెదిరించినట్టు తెలిసిందని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. తక్షణమే రామవరం లో కూల్చివేసిన ప్రహరీ గోడ, ఫ్లోరింగ్ చేయించాలని లేనిపక్షంలో మూడేళ్లలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రామవరం ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మళ్లీ ఇవన్నీ చేయించడం, అనపర్తి విష్ణాలయం ఫెన్సింగ్ తొలగించడం, అనపర్తి శివారు కొత్తూరు ఆలయంలో ఇగిపోయిన విగ్రహ ప్రతిష్ట జరపడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుతుకులూరు ఆంజనేయస్వామి కి చెందిన రూ.15 లక్షల వడ్డీని రాబట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి హెచ్చరించారు. ఎమ్మెల్యే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.




# నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమములో పాల్గొన జనసేన నాయకులు ప్రేమ కుమార్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని వసంత నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర రావు, కొల్లూరి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా జరిగిన



కార్యక్రమమునకు కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు నందమూరి తారక రామారావు నటసార్వభౌముడు అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి తెలుగు జాతిని భారత దేశం గర్వపడేలా చేశారని అన్నారు. రామరావు స్ఫూర్తి తో ప్రస్తుత రాజకీయ నాయకులు రాష్ట్రలను పాలించాలని అన్నారు.
ఈ కార్యక్రమములో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కాలనీ వాసులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మాధవరం రంగారావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు మాచర్ల భద్రయ్యతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఘనంగా నివాళులర్పించారు.



## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి దేవాలయంలో పూజలు చేసిన పురేందర్ రెడ్డి దంపతులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి జనంపల్లి పురేందర్ రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా మహబూబ్నగర్ జిల్లాలోని పేరూరు సమీపంలో గల శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సన్నిధిలో పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సమక్షంలో బంధువులు మిత్రులను అందరితో కలిసి ఘనంగా సంక్రాంతి వేడుకలు సంతోషంగా నిర్వహించుకునీ తిరిగి హైదరాబాదుకు బయలుదేరారు.

## కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో ఆగిన కేరళ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలుకు జెండా ఊపి సిగ్నల్ ఇచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు



**భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 18:**
కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్లాట్ ఫామ్ నెంబర్ -1లో ఈరోజు కేరళ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ మొదటిసారిగా ఆగడం జరిగింది.
సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ కార్యక్రమానికి హాజరై జెండా ఊపి రైలుకు సిగ్నల్ ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ 30 సంవత్సరాల సిర్పూర్ నియోజకవర్గం ప్రజల కోరిక నెరవేరిందని, ఈ హాల్టింగుకు కృషిచేసిన ఆదిలాబాద్ ఎంపీ శ్రీ గొడం నగేష్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రైలు హాల్టింగ్ వలన కాగజ్ నగర్ పరిసర ప్రాంతాల్లో స్థిరపడిన కేరళ సమాజం వారికి, ప్రత్యేకించి అయ్యప్ప స్వామి దీక్షపరులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే తిరుపతి బాలాజీ దర్శనానికి వెళ్లే వారికి ఈ ట్రైన్ ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.
అనంతరం రైలు పైలట్ కు మరియు సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు, ఆర్మీ వెటరన్ సంఘం ప్రతినిధులు, కేరళ సమాజానికి చెందిన రిటైర్డ్ ఎస్సై శివ ప్రసాద్ గారు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ సంబరంలో పాలుపంచుకున్నారు.

## తాండూర్ మండలశీ నర్సాపూర్ గ్రామపంచాయితీకి గృహజ్యోతి పథకం



**మంచిర్యాల జిల్లా భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 18**
బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశారాంశం మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు సురం రవీందర్ రెడ్డి మరియు నర్సాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వత రావు మరియు ఉప సర్పంచ్ పార్వత రావు ఆధ్వర్యంలో గృహ జ్యోతి కింద కరెంట్ మీటర్లు 42 కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది ...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భగవంతురావు మాణిక్ రావు తిరుపతి రాజం గ్రామ పటేల్ కూడా పాల్గొన్నారు.

## హెచ్పి రోడ్డులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు....



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపెట్ డివిజన్ లోని హెచ్ పి రోడ్డులో ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నటరత్న డాక్టర్ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూము సాగర్ పటేల్, రమేష్ గౌడ్, కొత్తపల్లి రామ్ గౌడ్, జానకమ్మ శ్రీనివాస్ గౌడ్, గణపతి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని కే పి హెచ్ బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జే ఎన్ టి యు సర్కిల్ లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రమ్యా గ్రౌండ్ వసంత్ నగర్ సెంటర్ వద్ద ఆ మహనీయుడి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ, పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, వేములపల్లి రాజా, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమా, సుబ్బారావు, మదన్మోహన్ దొప్పలపూడి, కిషోర్ కేతినేని, కే వి ఆర్ చౌదరి , చెరుకూరి రవి, సాంబశివరావు, శివ, పవన్, రామకృష్ణ, గౌతమ్, మణిదీప్, సందీప్, ఆదిలక్ష్మి, రేఖ, సరళ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ప్రజావాణి కార్యక్రమం రద్దు, -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 18:**
మంచిర్యాల ఎన్నికలు- 2026 పనులు,పలువురు రాష్ట్ర మంత్రుల పర్యటన దృష్ట్యా ఈ నెల-19వ తేదీ సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని ఆదివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు,దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించడంతోపాటు సహకరించాలని కోరారు

## బంగారం తరుగుపై భారీ తగ్గింపు

» వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగే



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
బంగారం ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరిగి పోతున్న తరుణంలో బంగారం వినియోగదారుల కు వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ మంచి అవకాశాన్ని కల్పించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడూ లేనివిధంగా బంగారం తరుగుపై భారీ తగ్గింపు పథకాన్ని ప్రకటించింది. విఎ తరుగు 3.6 నుంచి అందిస్తున్నట్లు వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగే తెలిపారు. ఈ పథకాన్ని ఇమ్మడి జ్యూయిలర్స్ అదినేత ఇమ్మడి రమేష్ ప్రారంభించి వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నీ వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ అన్ని బ్రాంచీ లో ఈ పథకం అమలు లో ఉందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజు మడిపడిగే విజ్ఞప్తి చేశారు. మణికొండతో పాటు త్వరలో ప్రారంభం కానున్న జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, వనస్థలిపురం, బోడుప్పల్ ప్రాంతాల్లోని వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాంచీల్లో ఈ పథకం అమలు లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ ధీరజ్, సూరజ్, సీఈఓ సత్యవతి ప్రసన్న, బండారు సుధాకర్, విజయ భాస్కర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ సేన క్యాలెండర్ ఆవిష్కరణ



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలకు వస్తున్న బెదిరింపులు, ఆలయ ఆస్తులపై అనధికార నిర్మాణాలు జరిగినట్లు నివేదించబడిన సంఘటనల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. అలయ ఆస్తులను రక్షించడానికి, చట్టపరమైన సమ్మతిని నిర్ధారించడానికి ప్రభుత్వం వెంటనేతగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మహిళా అధ్యక్షురాలు శ్రీనివాస్ వాణి మాట్లాడుతూ.. ఆలయాల రక్షణ కోసం హిందువులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మత పరమైన ప్రదేశాలు, భూములను రక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజ సమస్యలపై నిఘా పెంచాలని ఆమె కోరారు. చట్ట బద్ధమైన మార్గాల ద్వార, అధికారులతో సహకార భాగస్వామ్యం ద్వారా హిందూ మత సంస్థలను పరిరక్షించడంలో బజరంగ్ సేన నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి వోరుగంటి, ఉపాధ్యక్షులు రాఘవ బిరాదార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగల్గిడ్డి, యువజన కార్యదర్శి నరేష్, ప్రవీణ్ యాదవ్, ఆఫీస్ బేరర్లు, క్రియాశీలక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేమన జయంతి వేడుకలకు రాకేష్ రెడ్డి ని ఆహ్వానించిన ప్రబోధ సేవా సమితి, జమ్మికుంట శాఖ

» శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో...
» ప్రబోధ సేవా సమితి, జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో...

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**



హనుమకొండ పట్టణంలో నేడు (సోమవారం) జరుగు, శ్రీ వేమన భగవాన్ జయంతి వేడుకల ప్రత్యేక ఆహ్వాన పత్రికను, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి కి ప్రబోధ సేవా సమితి, జమ్మికుంట శాఖ నిర్వాహకులు అందజేశారు. వారు సంతోషంగా స్వీకరించి, శ్రీ వేమన జయంతి వేడుకలలో, అలాగే ఊరేగింపు కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొంటానని చెప్పడం జరిగిందన్నారు. యోగి వేమన కులాలకు, మతాలకు అతీతుడని, అసలైన సత్యం చెప్పినవారు వేమన ఒక్కడే నని, వేమన చెప్పిన ఆత్మజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, దృఢంగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పింగిలి అశోక్ రెడ్డి, శ్రీ వేమన ప్రబోధా సేవా సమితి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
వరంగల్ ఇస్లామియా కాలేజ్‌లో మండి బజార్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా టీయూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా హాజరై టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాజిద్ పాషా మాట్లాడుతూ,వ్యాపార రంగంలో ఉన్నవారు మానసిక ఒత్తిడికి గురవుతారని,అలాంటి వారికి క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాల ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
పోటీలు ముగిసిన అనంతరం ఫైనల్ సింగిల్స్‌లో విజేతగా మహమ్మద్ షాహిద్ నిలవగా, మహమ్మద్ మజీద్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో మహమ్మద్ ఎజాజ్,మహమ్మద్ షాహిద్ జంట విజేతలుగా గెలుపొందగా,మహమ్మద్- ఉబేద్ జంట రన్నర్‌గా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని మండి బజార్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ రహీం, కార్యదర్శి రఘురాం, కోశాధికారి మహమ్మద్ ఎజాజ్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాకీర్,మహమ్మద్ షాహిద్, మహమ్మద్ మాషూక్‌తో పాటు అబ్బాద్, అస్లాం, జుబేర్, మజీద్, అజీమ్, అఖిల్, అమ్జత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హజ్రత్ సయ్యదీనా బుధాన్ షహీద్ ఉర్స్ ఉత్సవాలు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
స్థానిక ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్ సమీపంలో ఉన్న హజ్రత్ సయ్యదీనా బుధాన్ షహీద్ (రహమతుల్లా అలైహి) దర్గాలో శనివారం ఉర్స్ షరీఫ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా హజ్రత్ మషూక్ రబ్బానీ (రహమతుల్లా అలైహి) దర్గాకు చెందిన సజ్జాదా నాషిన్, గౌరవనీయులు హజ్రత్ సయ్యద్ షా హైదర్ హిలాలుద్దీన్ అలియాస్ నవీద్ బాబా సాహెబ్ ప్రత్యేకంగా పాల్గొని దర్గాలో చెప్పులు సమర్పించి ప్రార్థనలు చేశారు. ఉర్స్ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా,ఇషా నమాజ్ అనంతరం భక్తుల కోసం ప్రత్యేక లంగర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దైవ అనుగ్రహం పొందారు.

## రెడ్డి సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డికి శ్రీ వేమన జయంతి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రబోధ సేవ సమితి నిర్వాహకులు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 18**
శ్రీ వేమన జయంతి వేడుకలను పురస్కరించుకొని, ఆదివారం రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంజీవరెడ్డిని, ప్రబోధ సేవా సమితి జమ్మికుంట శాఖ నిర్వాహకులు, సీనియర్ నాయకులు పింగళి అశోక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేడు(సోమవారం) జరిగే శ్రీ వేమన జయంతి వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ.. ఆహ్వాన పత్రికను అందజేశారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 19, 2026

## ఘనంగా బెజ్జంకి శ్రీ ఆద్రితి జన్మదిన వేడుకలు



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**

ప్రముఖ న్యాయవాది హిందూ వాహిని జిల్లా సంయోజక్ బెజ్జంకి శ్రీకాంత్ న్యాయవాది స్పందన దంపతుల కుమార్తె బెజ్జంకి శ్రీ ఆద్రితి జన్మదినాన్ని పురస్కరించుకొని గిద్ద పెరుమాళ్ల గోశాలలో గడ్డి వితరణ చేశారు .వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు .100 చిన్న పిల్లలకి బిర్యానీ పంపిణీ చేశారు. ఈ విషయంలో బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ మా తల్లి ఉషా ఆశీర్వాదంతో ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పారు.

## కరీంనగర్ సిటీ యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఉప్పరి విశాల్



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**

కరీంనగర్ పట్టణంలోని వివిధ డివిజన్లకు యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ జిల్లా ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృప సాగర్ తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను యువతలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజాసమస్యల పరిష్కారంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన సాయికుమార్



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 18:**

కాకతీయ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ కు ఎంపికైనట్లు గోదావరిఖని చెందిన సాయికుమార్ వెల్లడించారు. ఆర్ఎఫ్ సిఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు సాయికుమార్ కాకతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల వరంగల్ జిల్లాలోని పబ్లిక్ గార్డెన్స్ లో అంజలి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమంలో జానపద నృత్య ప్రదర్శనలో పాల్గొని పలువురి మన్ననలు పొందారు.దీంతో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కాకతీయ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ కు సాయికుమార్ ఎంపికై నిర్వాహకులచే బంగారు పతకం, ప్రశంసా పత్రం పొందారు. బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ లో చోటు చేసుకున్నందుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ రవి, డీన్ రమేష్, ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం




**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**

కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృపాసాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో ఇంచార్జ్ రోష్ని జైస్వాల్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా =ూా మెంబెర్ పడాల రాహుల్ పాల్గొనీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పాత్ర,

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం , ఓట్ చోరీ, జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును మార్చే విధంగా బిజెపి మోడీ సర్కార్ చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరుతూ,విత్ ఐవైసి యాప్ , పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జి కొమ్ము జోహార్ , రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ , జిల్లా అధ్యక్షులు ముత్యంశంకర్ ,జిల్లా,నియోజకవర్గం, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ల కేటాయింపులో యువతకు ప్రాధాన్యం.

**- గంగపుత్రులు మా కుటుంబానికి**
**- మొదటి నుంచి సన్నిహితులే.**



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 11**

టైగర్ జగపతిరావు కుమారుడిగా కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తున్న..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

200 మందితో వెలిచాల సమావేశం.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు టికెట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువత రాజకీయాల్లో మరింత రాణిస్తారని తెలిపారు.ఆదివారం కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయానికి 46వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు పెద్దపెల్లి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో 200 మంది డివిజన్ ప్రజలు, గంగపుత్ర సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులతో కలిసి తరలివచ్చారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేందర్ రావును గోపాలకృష్ణ శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పెద్ద సంఖ్యలో ఆశవాహులు ఆసక్తి చూపుతున్నారని పోటీ అధికంగా ఉందని పేర్కొన్నారు. సర్వే ప్రకారంగా జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ టికెట్లను ఖరారు చేస్తుందని తెలిపారు. 46 డివిజన్లో గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన గోపాలకృష్ణకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఇలాంటి యువత రాజకీయాల్లో ఉండడం ప్రజలకు కలిసి వస్తుందన్నారు. డివిజన్లో కష్టపడి పనిచేస్తూ విజయానికి కృషి చేయాలని సూచించారు. గంగపుత్రులు మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కు, మా కుటుంబానికి మొదటి నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తండ్రి టైగర్ జగపతిరావు అడుగుజాడల్లో నడుస్తూ కరీంనగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలే మా కుటుంబ సభ్యులని అందుకోసమే ప్రజాసేవకే నిరంతరం పాటుపడుతున్నానని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సత్యనారాయణ, మోసం అంజయ్య నాగుల కనకయ్య, శ్రావణ్ పటేల్ తోపాటు కరీంనగర్ పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రజలు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోదర ప్రేమ, ఐక్యతే సమాజ ఐక్యతకు పునాది - లవ్ ఫెస్ట్‌లో సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం: ఎన్టీఆర్ నగర్, జనవరి 18/ భారతీయ వెలుగు ప్రతినిధి.**






సమాజంలో సోదర ప్రేమ, ఐక్యతను మరింత బలపరిచే లక్ష్యంతో క్రైస్తవ సంఘం నిర్వహించే లవ్ ఫెస్ట్ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని బాప్టిస్ట్ చర్చ్‌లో నిర్వహించిన క్రైస్తవుల లవ్ ఫెస్ట్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, లవ్ ఫెస్ట్ అనేది కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజంలో పరస్పర గౌరవం, సహకారం, ఐక్యతను పెంపొందించే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సమరసతకు బలమైన పునాదిగా నిలుస్తాయని ఆమె తెలిపారు.క్రైస్తవ సంఘం ఎల్లప్పుడూ విద్య, వైద్యం, సేవా రంగాల్లో విశేషంగా సేవలందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె ప్రశంసించారు. ప్రజల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, అన్ని మతాలు, అన్ని వర్గాలు కలిసి ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాను చిన్నతనంలో మిషనరీ పాఠశాలలో విద్యనభ్యసించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, సేవాభావం తన ప్రజాజీవితానికి పునాదిగా నిలిచాయని తెలిపారు.

# రాబోయే కాలంలో 7వ వార్డు పరిధిలోని ప్రతి వీధి, ప్రతి కాలనీ, ప్రతి కుటుంబం సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం.

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 18**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు – – దుర్గా కాలనీలో గత 25 సంవత్సరాలుగా స్థానికుడిగా నివసిస్తూ, ఈ ప్రాంత ప్రజల జీవన విధానాన్ని, వారి అవసరాలను, సమస్యలను దగ్గరగా తెలుసుకున్న వ్యక్తిని నేను. వృత్తిరీత్యా ఒక జర్నలిస్టుగా, సమాజంలో ప్రజలకు సంబంధించిన అంశాలపై నిరంతరం పనిచేస్తూ, ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చే బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ వస్తున్నాను.

ప్రజల అవసరాల నిమిత్తం తెలిసిన వ్యక్తిగా, ప్రజలతో నిత్యం మమేకమై ఉండే వ్యక్తిగా, నా పరిధిలో ఉన్నంతవరకు ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ పనిచేశాను.

అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా మార్గనిర్దేశం చేస్తూ, సహాయ సహకారాలు అందిస్తూ వచ్చాను.

ప్రజల సమస్యలను కాగితాలకే పరిమితం చేయకుండా, నేరుగా కాలనీల్లోకి వెళ్లి, ప్రజలతో మాట్లాడి, వారి బాధలను విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నాను. మన ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదనే సంకల్పంతో, ప్రతి పనిని బాధ్యతగా నిర్వర్తిస్తానని మీకు హామీ ఇస్తున్నాను.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసి రావడం ఈ సేవా ప్రయాణానికి ప్రజల ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఇది కేవలం రాజకీయ అవకాశం కాదు, ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యతగా స్వీకరిస్తున్నాను. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే, మీరు నాపై పెట్టే నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యం.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చే ప్రతి హామీ మాటలకే పరిమితం కాకుండా, చర్యల రూపంలో అమలు చేయడమే నిజమైన సేవ అనే నమ్మకంతో ముందుకు సాగుతాను. అభివృద్ధి అంటే కేవలం భవనాలు కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన అభివృద్ధి అని నమ్ముతున్నాను.

మహిళల సంక్షేమం, రైతులకు అండగా నిలిచే కార్యక్రమాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే నిర్ణయాలు వంటి ప్రభుత్వ ప్రజాకర్షక పథకాలు ప్రజలకు చేరువయ్యేలా దగ్గరుండి పనిచేసే బాధ్యత గల పౌరుడిగా మీ ముందుకు వస్తున్నాను.

ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా స్థానికంగా పర్యవేక్షణ చేస్తూ, ప్రజల సమస్యలపై స్పందించే ప్రభుత్వానికి మీ వార్డు నుంచి బలమైన మద్దతు అందేలా కృషి చేస్తాను.

మీ కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండి, మీ అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న ఈ ప్రభుత్వానికి మీ మద్దతు, సహకారం అత్యంత అవసరం. ప్రజా సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే ప్రజలే ప్రభుత్వాన్ని బలపర్చాలి.

ఈ నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నేను పోటీలో ఉన్నాను. నాపై నమ్మకం ఉంచి, మీ విలువైన ఓటుతో గెలిపించి, అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న పాలనకు మీ మద్దతు తెలపాలని వినమ్రంగా కోరుతున్నాను.మన దుర్గా కాలనీని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు, మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మీ ఆశీర్వాదాలు నాకు అవసరం.సదా మీ సేవలో 7వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఒక అవకాశం ఇవ్వండి

**పంతాటి రవీందర్**

# 24వ వార్డు కౌన్సిలర్ రేసులో అరికిల్ల స్రవంతి

**- తెలంగాణ జనసమితి పార్టీ (ుజీూ) అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి అరికిల్ల స్రవంతి**
**- ఒక్క అవకాశం ఇవ్వండి -- అభివృద్ధి చేసి చూపిస్తా**
**- రాజకీయాల కోసం కాదూ ప్రజా సేవ కోసమే నా పోటీ**
**- నాయకురాలిగా కాదూ మీ సేవకురాలిగా పని చేస్తా**
**- మీ ఆడబిడ్డగా ఆదరించండి -- మీ ఇంటి ఆడపడుచుగా అండగా ఉంటా**




**భారతీయ వెలుగు జమ్మికుంట, జనవరి 18**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు నుంచి తెలంగాణ జనసమితి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని పార్టీ రాష్ట్ర నాయకురాలు అరికిల్ల స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు.

వార్డు ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే, 24వ వార్డు రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా మహిళా అభ్యర్థిగా బరిలో నిలిచి, ప్రజల విశ్వాసంతో గెలిస్తే నిస్వార్థంగా ప్రజా సేవ చేయడమే నా లక్ష్యమని స్పష్టం చేశారు.


24వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మహిళలు--యువత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధించి, నాయకురాలిగా కాదు -- సేవకురాలిగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. పైసల ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా, నిజాయితీగా, పారదర్శకంగా ప్రజా సేవ చేయడానికే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి పేర్కొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 19, 2026

# పెద్దపల్లి జిల్లా సంక్షమ అధికారి పి.వేణుగోపాల్ రావు కు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్

● పిఐఓ , అప్పిలేట్ అధికారి హియరింగ్ కు హాజరు కావాలి

**భారతీయ వెలుగు న్యూస్ : జనవరి 18 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**




పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ 26-09-2025 , 31-10-2025 అను తేదీలలో పలు అంశాలు కోరుతూ జిల్లా సంక్షమ అధికారి కార్యాలయం పెద్దపల్లి లో ఆర్టిఐ తొలి దరఖాస్తు , మొదటి అప్పీలు చేశారు. బొబ్బిలి సత్యనారాయణ కోరిన అంశాలపై తొలి ఆర్టిఐ దరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా కారణాలు చూపిస్తూ తేదీ 13 -11 - 2025 లేఖను పంపించారు. మళ్ళీ తాను అప్పిలేట్ అధికారి అయిన జిల్లా సంక్షమ అధికారి పి వేణుగోపాల్ రావు కి మొదటి అప్పీలు దరఖాస్తును తేదీ 31-10-2025 రోజున చేశారు. మళ్లీ లేఖ సంఖ్య.ఎ/ఆర్టిఐ-38/2025, తేదీ 24-10-2025 అను లేఖను బొబ్బిలి సత్యనారాయణకు పంపించారు ఆ లేఖలో తెలిపిన వివరాలు పని ఒత్తిడి ఎక్కువ ఉన్నందున మీరు స్వయంగా మా కార్యాలయానికి సందర్శించి తనిఖీ చేసుకొని తమరికి కావలసిన సమాచారం తీసుకొనుటకు తెలియపరచనైనదని తెలిపారు. రెండు లేఖలు అసంతృప్తిపై బొబ్బిలి సత్యనారాయణ ద్వితీయ అప్పీలు తెలంగాణ సమాచార కమిషన్ కు తేదీ 5 డిసెంబర్ 2025 రోజున దరఖాస్తు చేశారు. స్పందించిన తెలంగాణ సమాచార కమిషన్ కేస్ నెం.15540/ఎస్ఐసి-ఎంపి/2025, తేదీ 5 జనవరి 2026 అను నోటీసును జిల్లా సంక్షమ అధికారి కార్యాలయం పౌర సమాచార అధికారికి , పెద్దపల్లి జిల్లా సంక్షమ అధికారి కి జారీ చేసింది. ఈ లేఖలో పౌర సమాచార అధికారి , అప్పిలేట్ అధికారి పి.వేణుగోపాలరావు హియరింగ్ హాజర అవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సంక్షమ అధికారి పి.వేణుగోపాల్ రావు ఆర్టిఐ దరఖాస్తుల అంటేనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అసలు సమాచారం ఇవ్వడం లేదు వివిధ కారణాలు చూపుతూ సమాచారం ఇవ్వకుండా చూస్తున్నారని తెలంగాణ సమాచార కమిషన్ ఆర్టిఐ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు

# మాఘ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు - అన్నదాత వితరణ..

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ భారతీయ వెలుగు దినపత్రిక జనవరి 18:**



ఉప్పల్ శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో పుష్య మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్షపతి, రాజగోపాల చారి, పవన్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర చారి,ప్రణవ్,పాలేర్ల గోపి,పాలకూర్ల నటరాజ్,దిలీప్,బిజెపి మహిళ మోర్చా అధ్యక్షులు ఎతీ. శిల్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పనేంధర్, తీగ విట్టల్ రావు,ప్రభు ధాత్, శామీర్ పేట హనుమంత్ రెడ్డి,బజార్ జగనాథ్ గౌడ్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,దువ్వల రమేష్,నర్సింహా రెడ్డి,అభిరామ్, నవీన్,ముదుగొండ రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి,మమీల బాలరాజ్, రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,బందరపు నగేష్ గౌడ్,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్,శ్రవణ్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# దేవరకొండ జిల్లా సాధనకై బాబురామ్ నాయక్ పిలుపు

●పార్టీలు వేరైనా మన లక్ష్యం ఒక్కటే.దేవరకొండ జిల్లా'

●దశాబ్దాల వెనుకబాటుకు చరమగీతం పాడుదాం

**భారతీయ వెలుగు న్యూస్. జనవరి. 18 నల్గొండ జిల్లా. దేవరకొండ**



దేవరకొండ నియోజకవర్గ గడ్డపై ఒక నవశకం మొదలుకాబోతోంది. భౌగోళికంగా ఎంతో పెద్దదైన, సామాజికంగా వెనుకబడిన మన ప్రాంతం స్వయంపాలనలో మాత్రమే అభివృద్ధి చెందుతుంది. గిరిజనులు, హరిజనులు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీల ఆకాంక్షలకు ప్రతిరూపమైన "దేవరకొండ జిల్లా" సాధనే ఏకైక ఎజెండాగా రేపు (సోమవారం) మనమంతా గళం విప్పబోతున్నామని సమాచార హక్కు సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షలు మరియు దేవరకొండ జిల్లా సాధన సమితి కమిటీ సభ్యులు బాబురామ్ నాయక్ ప్రకటించారు.

### రాజకీయాలకు అతీతంగా.. ఐక్యతకు ప్రతీకగా:

ఇది ఏ ఒక్క పార్టీకో, వ్యక్తులకో సంబంధించిన పోరాటం కాదు. ఇది మనందరి ఉమ్మడి బాధ్యత. అందుకే, మనమంతా జెండాలు పక్కన పెట్టి.ఎజెండా ఒక్కటే చేసుకొని (ఓన్లీ వన్ ఎజెండా - దేవరకొండ డిస్ట్రిక్ట్) ముందుకు సాగాలని ఆయన కోరారు.

### అఖిలపక్ష విలేకరుల సమావేశం:

రాబోయే పోరాట కార్యాచరణను ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి రావాలని ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆహ్వానిస్తున్నాము:

రాజకీయ పక్షలు: అన్ని పార్టీల నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు.

సంఘాలు:ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు అన్ని కుల సంఘాల ప్రతినిధులు.

ఉద్యోగ ఉ మేధావుల వర్గం: ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు.

యువత: విద్యార్థి, యువజన సంఘాల నాయకులు.

### సమావేశ వివరాలు:

తేదీ: 19-01-2026 (రేపు సోమవారం)

సమయం: ఉదయం 11:00 గంటలకు

వేదిక: దేవరకొండ

ముఖ్య ఉద్దేశ్యం:

దేవరకొండను జిల్లాగా ప్రకటించడం ద్వారానే మన ప్రాంతానికి నిధులు, నియామకాలు మరియు పరిపాలన సౌలభ్యం అందుతాయి. ఈ చారిత్రాత్మక పోరాటంలో మీరు కూడా భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

రండి.కలిసి పోరాడుదాం మన దేవరకొండను జిల్లాగా మార్చుకుందాం

# క్రికెట్ టోర్నమెంట్ విజేత ఎవర్ గ్రీన్ భీమారం జట్టు,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 18:**





భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్ల గూడెం వద్ద గత కొద్ది రోజులుగా దర్శనాల విశ్వ సుమాంజలి రాణి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు అయినా పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న భీమారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా భీమారం గ్రామానికి చెందిన ఎవర్ గ్రీన్ జట్టు తన సమీప ప్రత్యర్థి ఆర్ సి బి భీమారం జట్టు పై ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది, భీమారం మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్న భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనాల రమేష్ మాట్లాడుతూ తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, భీమారం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి క్రికెట్ జట్లు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క క్రీడాకారునికి సహకరించిన ప్రతి వ్యక్తికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు, రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి క్రీడా రంగానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, క్రీడాకారులు ఏదైనా అవసరం ఉంటే తనను సంప్రదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, మదన్, పోలంపల్లి ఉప సర్పంచ్ కామెర నరేందర్, పోడేటి రవి, దర్శనాల శంకర్, నల్లాల రాజలింగు, దాసరి ప్రకాష్, దుర్గం శివకుమార్, పిట్టల లక్ష్మనారాయణ, కొమ్ము శ్రీనివాస్, పాల్గొన్నారు

# సంక్షమ పథకాల సృష్టికర్త తెలుగువారి ఆరాధ్యనేత స్వర్గీయ ఎన్టీఆర్ గారికి.

●భారతరత్న.. ఇచ్చి సత్కరించాలి. కేంద్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ అభిమాన సంఘాల విజ్ఞప్తి.

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన, వెనుకబడినవర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మహనీయుడు, తెలుగు ప్రజల ఆత్మ గౌరవ పరిరక్షణ కొరకు పోరాడిన మహా నేత, సంక్షమ పథకాల సృష్టికర్త, తెలుగు ప్రజల ఆరాధ్య కథనాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి నటరత్న గౌ.శ్రీ.స్వర్గీయ నందమూరి తారక రామారావు(శ్రీ)గారి30 వవర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షలు రామావరుల రవికుమార్ తెలిపారు. శ్రీ ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా భద్రాచలంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు పలికారు. సుమారు 20 కోట్ల మంది తెలుగు ప్రజలు ఆరాధిస్తున్న స్వర్గీయ ఎన్టీఆర్ గారిని మన దేశ అత్యున్నత గౌరవ పురస్కారమైన,. భారత రత్న..తో సత్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఇందుకు కృషి చేయాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘాలు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

# మాఘ అమావాస్య జాతర సందర్భంగా శ్రీ సీతారామ స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్




**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామ స్వామివారి దేవాలయం మామిడిపల్లి గ్రామం కొనరావుపేట మండలంలో మాఘ అమావాస్య జాతర సందర్భంగా జిల్లా ఎస్పీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు అనంతరం ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ఎస్పీ కి స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు తదనంతరం జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ క్యూలైన్ల నిర్వహణ పార్కింగ్ సదుపాయాలు తదితర ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

# జనవరి 19వ తేదీన ప్రజావాణి రద్దు ,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 18, 2026:**



మున్సిపల్ ఎన్నికలు- 2026 పనులు, పలువురు రాష్ట్ర మంత్రుల పర్యటన దృష్ట్యా ఈ నెల 19వ తేదీ సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# మాఘా అమావాస్య సందర్బంగా గాలం గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి గుడిని సందర్శించిన

## డి సి సి అధ్యక్షలు శ్రీ సంగీతం శ్రీనివాస్,



**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 18 )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గాలం గుట్ట శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షలు సంగీతం శ్రీనివాస్ జిల్లా లైబ్రరీ అధ్యక్షలు శ్రీ నాగుల సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ సబేర బేగం జిల్లా ఉపాధ్యక్షలు ఎస్కే గౌస్.జిల్లా మైనారిటీ అధ్యక్షలు.ఎస్ కె సాహెబ్, పాతూరి భూపాల్ రెడ్డి. కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షలు మర్రి శ్రీనివాస్ రెడ్డి, రాజన్నపేట సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి మాజీ సర్పంచ్ ముక్క శంకర్.ఇతర కాంగ్రెస్ నాయకులు దర్శించారు.

# ఘనంగా ఎన్ టి రామారావు జయంతి వేడుకలు.

**భారతీయ వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**




స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను అదివారం అమనగల్ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షలు నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పు యాదయ్య, కండె భాస్కర్, వెంకటస్వామి గౌడ్, గుండమల్లా జగన్, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# రామప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ



**భారతీయ వెలుగు న్యూస్ జనవరి18 రాజన్న సిరిసిల్ల జిల్లా**

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో ఆదివారం రోజున రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు గ్రామ సర్పంచ్ కదిరి రాజు ఉప సర్పంచ్ వేముల నాగరాజు మాజీ వైస్ ఎంపీపీ రవిచంద్రరావు గోట్ల కుమార్ నాయిని రవి మంత్రి రాజేశం వేముల నాగరాజు తిరుపతి అక్షరాములు వెంకటసాయి ఆదిత్య ప్రమోద్ కార్తీక్ మల్లేశం కనుకయ్య తదితరులు హాజరయ్యారు.

# డిగ్నిటీ హౌసింగ్ టు బిహెచ్కె నివాసుల సమస్యలపై జేఏసీ బలమైన పోరాటం

●జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

●నిరంతర ఉద్యమానికి సిద్ధం

**మేడ్చల్ మల్కాజ్గిరి 18 జనవరి భారతీయ వెలుగు న్యూస్ :**

మల్కాజ్గిరి నేరేడ్మెట్‌లోని ఆదివారం అంబేడ్కర్ భవన్‌లో డిగ్నిటీ హౌసింగ్ కాలనీల టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా ఏర్పాటైన జేఏసీ కమిటీ సభ్యులు తమను పరిచయం చేసుకుని, బాడీ మెంబర్ల వివరాలను అధికారికంగా ప్రకటించారు. గత నాలుగు నెలలుగా డిగ్నిటీ హౌసింగ్ కాలనీల్లో నెలకొన్న వివిధ సమస్యలపై జరుగుతున్న పోరాటాన్ని ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ), లిఫ్ట్ మెయింటెనెన్స్ (ఏఎంసి), డీజీ సెట్లు, 9వ ఫ్లోర్ టెర్రస్‌లో ఏర్పడిన పగుళ్లు వంటి ప్రధాన సమస్యలపై జేఏసీ నిరంతరంగా ఉద్యమం చేస్తోందని తెలిపారు. కొన్ని




అంశాల్లో సానుకూల ఫలితాలు సాధించినప్పటికీ, పూర్తి పరిష్కారం దక్కే వరకు పోరాటాన్ని విరమించబోమని జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. అదనంగా, కొన్ని ప్రాంతాల మహిళలు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ కార్యక్రమాలు, కుట్టు మిషన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకుంటామని జేఏసీ హామీ ఇచ్చింది.

ఈ సమావేశంలో జేఏసీ అధికారిక రిజిస్ట్రేషన్ వివరాలు, సభ్యుల జాబితాను విడుదల చేశారు. జేఏసీ పదవులు ఇలా ఉన్నాయి

ప్రెసిడెంట్ -- పి. సందీప్

వైస్ ప్రెసిడెంట్ -- విజయ్ బండారి

సెక్రటరీ -- శివ

జాయింట్ సెక్రటరీ -- జైపాల్

ట్రెజరర్ -- శ్రీనివాస్ చారి

డైరెక్టర్లుగా వినోద్ కుమార్ (అహ్మద్ గూడా), నీలిమ (గాజులరామారం), లక్ష్మ (క్రైసర్ నగర్), దుర్గా ప్రసాద్ (బాచుపల్లి), బాల బ్రహ్మాచారి (బాచుపల్లి), సోహిల్ (రాంపల్లి), జంగీర్ పాషా (చర్లపల్లి), కుమార్ (అహ్మద్ గూడా), అనిల్ (మురహరిపల్లి), వెంకట్ (మురహరిపల్లి) నియమితులయ్యారు.

వీరందరికీ నియామక పత్రాలను ఎస్‌సీఆర్‌పి ప్రెసిడెంట్ పి.ఎస్. శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. త్వరలోనే తదుపరి కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని జేఏసీ సభ్యులు మీడియాకు తెలిపారు. డిగ్నిటీ హౌసింగ్ కాలనీల నివాసుల హక్కులు, సౌకర్యాల కోసం ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు స్పష్టంచేశారు.

# హార్సిలీ హిల్స్ బీట్ లో పునుగు పిల్లి వేట

●వేటగాళ్ల ఉచ్చులో చిక్కి గిలగిలలాడుతోన్న పునుగు పిల్లి

●వేటగాడు వాట్సాప్ స్టేటస్ కు పెట్టడంతో రట్టైన గుట్టు

●ప్రత్యేకించి తయారు చేసిన బోనులో చిక్కుకున్న పునుగు పిల్లి

●ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందడంతో ఆగమేఘాలపై గాలిస్తున్న వైనం

●మదనపల్లె పొన్నేటి పాలెంలో వేటగాళ్ల ఉచ్చుకు చిక్కి ప్రాణాలు విడిచిన చిరుత ఘటన మరువకనే పునుగు పిల్లి వేట ఉదంతం వెలుగులోకి

**భారతీయ వెలుగు న్యూస్, మదనపల్లి, జనవరి 18:-**





అన్నమయ్య జిల్లాలో శనివారం ఓ హృదయ విధారక ఘటన వెలుగులోకి వచ్చింది. తంబళ్లపల్లి నియోజక వర్గం, కురబల కోట మండలంలోని పిచ్చలవాండ్లపల్లి పంచాయతీలో ఉన్న ఓ గ్రామానికి చెందిన వేటగాళ్ల ఉచ్చులో రాత్రి పునుగు పిల్లి చిక్కి గిలగిలా కొట్టుకుంటూ ఉంది. ఈ పునుగు పిల్లి తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైనది. పునుగు తైలం ఇచ్చే ఒకే ఒక జంతువు ఈ పునుగు పిల్లి. ఇది అంతరించి పోతున్న జీవ జాతుల్లో ఒకటి. పునుగు పిల్లిని ఇంగ్లిష్ లో సివెట్, టాడీ క్యాట్ అంటారు. ఈ పిల్లి నుంచి తీసిన తైలాన్ని ప్రతి శుక్రవారం తిరుమల లో కొలువున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం అనంతరం స్వామి విగ్రహానికి పూస్తారు. పునుగు పిల్లి శరీర గ్రంథుల ద్వారా చెమటను విసర్జిస్తుంది. అది దాని శరీరం పై కొద్దిగా అట్ట కడుతుంది. తర్వాత పునుగు పిల్లి జల్లెడలో నిలబెట్టిన చందనపు కర్రకు తన శరీరాన్ని రుద్దుకుంటుంది. ఇలా చేయడంతో దాని శరీరంపై చెమట ద్వారా వచ్చినదంతా కర్రకు బంకలా అంటుతుంది. దీనిని తైలంగా ఉపయోగిస్తారు. దురదృష్ట వశాత్తు, వేటగాళ్ల ఉచ్చుకు చిక్కి పునుగు పిల్లి ఇలా గిలగిలలాడుతోంది. అటవీ జంతువులను హతమార్చేందుకు వేటగాళ్లు అమర్చిన బోనులో చిక్కు కోవడాన్ని ఆ వేటగాడు తన ఫోన్ స్టేటస్ లో పెట్టి తన పాపం పండి పోయింది. ఇదిలా ఉండగా గత ఏడాది 2025 ఏప్రిల్ 16న మదనపల్లి మండలం, పొన్నేటి పాలెంలో నిండు గర్భంతో ఉన్న చిరుత పులి కి వేటగాళ్లు ఉచ్చు బిగించడంతో అందులో చిక్కుకుని అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చివరకు ప్రాణాలు విడిచింది. ఈ ఉదంతం మరువకనే మరో భయానక పునుగు పిల్లి ఘటన వెలుగు చూడడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత అటవీశాఖ అధికారులకు కొందరు సమాచారం అందించినట్లు తెలిసింది. అధికారులు నిందితులను పట్టుకుని ప్రాణాలతో పునుగు పిల్లిని రక్షస్తారా లేదా ఆ పుగును పిల్లిని భక్షంచిన తర్వాత నిందితుల్ని పట్టుకుంటారా..? అన్నది వేచి చూడాల్సి ఉంది....!

# .ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.

●-ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం.. ఎమ్మెల్యే అమిలినేని.

●-స్వగృహంలో ఎన్టీఆర్ గారికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని.

**కుందుర్పి జనవరి 18, భారతీయ వెలుగు న్యూస్:**

సామాన్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో పార్టీ స్థాపించిన అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం



అందించి, ప్రతి పెదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు అన్న నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా తన స్వగృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల



వేసి నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు, మండల,

మున్సిపాలిటీ నాయకులు. అక్కడే భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం ఎమ్మెల్యే గారి కార్యాలయం ప్రజావేదిక నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులులి ..

# దేశంలో సంక్షమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్.. ఎమ్మెస్సార్.

**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 18 ద్వారకాతిరుమల.**



దేశంలో సంక్షమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని, ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళు లు అని మాజీ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి ఆయన మరణించి నేటికి 30 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆదివారం ద్వారకాతిరుమల గ్రామంలో మొగతడకల శ్రీనివాసరావు ఇంటి వద్ద తెలుగువారి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగ్ ని సన్మానించి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం మొగతడకల శ్రీనివాసరావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం నవరసాలకు అలంకారమని నందమూరి తారక రామారావు అంటే ఒక వర్సిటీ అని జాతికి మార్గదర్శమని పేర్కొన్నారు. అటువంటి వారికి మరణం ఉండదని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని



వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మ రమణి ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, పంచాయతీ వార్డు సభ్యులు బొండాడ సత్తిబాబు , ముయ్య శివకుమార్, ద్వారకాతిరుమల మండల వాణిజ్య సెల్ అధ్యక్షుడు మహంకాళి గంగాధర్ రావు ,మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తేలు బాబి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఊర్ల శ్రీనివాస్ రావు ,మండల బీసీ సెల్ కార్యదర్శి కట్టంగా రంగనాయకులు ,ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గన్నవరం మండలం చిన్న అవుటపల్లిలో గడువు ముగిసిన (గడువు ముగిసింది) వస్తువుల విక్రయం






- ప్రజల ఆరోగ్యంపై ఆందోళన.

**భారతీయ వెలుగు ప్రతినిధి గన్నవరం మండలం,**

చిన్న అవుటపల్లి గ్రామంలోని ఒక కిరాణా షాపులో నిల్వ ఉన్న, గడువు ముగిసిన వస్తువులను విక్రయిస్తున్నట్లు స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. గతంలో స్థానికులతో తలెత్తిన కొన్ని వివాదాల కారణంగా, ఆయన గత కొన్ని నెలలుగా షాపును మూసివేశారు. అయితే, ఇటీవల తిరిగి షాపును తెరిచిన కిరణ్ కుమార్, గతంలో నిల్వ ఉన్న వస్తువులనే విక్రయిస్తున్నట్లు సమాచారం.

ముఖ్యంగా వాటర్ బాటిల్స్, మ్యాంగో జ్యూస్ , థమ్సప్ వంటి శీతల పానీయాలు, బిస్కెట్ ప్యాకెట్లు, చిప్స్ మరియు ఇతర ఆహార పదార్థాలు నెలల తరబడి నిల్వ ఉండటంతో అవి పాడైపోయాయని గ్రామస్తులు వాపోతున్నారు. వీటిని వినియోగించడం వల్ల పిల్లలు, పెద్దల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న వస్తువులను అమ్మవద్దని ఎన్నిసార్లు హెచ్చరించినా యజమాని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున:

ఆహార భద్రతా అధికారులు (ఆహార భద్రతా అధికారులు) వెంటనే స్పందించి సదరు షాపులో తనిఖీలు చేపట్టాలి.

గడువు ముగిసిన వస్తువులను స్వాధీనం చేసుకుని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామంలోని ఇతర దుకాణాల్లో కూడా తనిఖీలు నిర్వహించి నాణ్యమైన వస్తువులు అందేలా చూడాలని కోరుతున్నారు.

# మల్కాపేట్ లో నూతన విద్యుత్ నియంత్రిక ప్రారంభించిన సెస్ వైస్ చైర్మన్

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్**

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో రైతుల లో ఓల్టేజ్ సమస్య దృష్టిలో ఉంచుకొని నూతన విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ ని సెస్ ఉపాధ్యక్షులు దేవరకొండ తిరుపతి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు వున్నా లో ఓల్టేజ్ సమస్యలు వున్నా పరిష్కారం చేసుకుందామని రైతులకు వినియోగదారులకు నేను మరియు సెస్ అధికారులు సిబ్బంది ఎల్లపుడు అందుబాటులో ఉంటానని తెలిపారు ఇట్టి కార్యక్రమం లో స్థానిక

ఉప సర్పంచ్ కల్లే బీరయ్య సెస్ ప్రతినిధులు ఎక్కలుదేవి పుట్టయ్య కుంట వెంకటేశం వార్డ్ సభ్యులు



సెస్ ఏఏఈ లైన్ ఇన్స్పెక్టర్ సెస్ ప్రతినిధులు రైతులు అంజయ్య నాగయ్య పోసయ్య రాజు చంద్రయ్య లచిరెడ్డి దేవరాజు దేవయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





●కాంట్రాక్టర్ ఎస్.వి రమణ ఆధ్వర్యంలో అన్నదానం

●తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన స్వర్గీయ ఎన్టీఆర్-జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి టిడిపి మండల అధ్యక్షడు గజ్జల నర్సింహారెడ్డి

**ఒంటిమిట్ట, భారతీయ వెలుగు న్యూస్, జనవరి 18;**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుజాతి కీర్తిని స్వర్గీయ ఎన్టీఆర్ విశ్వవ్యాప్తం చేశారన్నారు.

బడుగు బలహీన వర్గాలను రాజకీయాల్లో రాణించేలా ఎన్టీఆర్ కృషి చేశారన్నారు.

రెండు రూపాయలకే పేదలకు పక్క గృహాలు జనతా వస్త్రాలు అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు . ముకుందాశ్రమం అనాథ శరణాలయంలో కాంట్రాక్టర్ ఎస్ పి రమణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ ఎంపిటిసి సుంకేసుల భాష బొబ్బిలి రాయుడు సాలా బాద్ బుజ్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య కట్టా సుబ్బరాయుడు ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎన్. టి. ఆర్. 30వ, వర్ధంతి వేడుకలుఘనంగా



**జన భారతీయ వెలుగు న్యూస్జనవరి తేది 18**

అల్లూరి జిల్లాపాడేరు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం లో మండల అధ్యక్షులు కాకురు చంద్రరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ యం వి వి ప్రసాద్ హాజరై ఎన్టీఆర్ కీ నివాళులు అర్పించి, వృద్ధులు లకు చీరలు పంపిణీ చేశారు. పేదలకు అన్న ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి మరియు తెలుగు వారి ఆత్మ గౌరవం ను ఆకాశం అంతా ఎత్తు లో నిలబెట్టి, కీలో బియ్యం రూ.2 , ఫించన్ లు వంటి పథకాలు ను ప్రవేశ పెట్టిన చరిత్ర ఉన్న వ్యక్తి ఎన్టీఆర్, అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టి బాబు , సర్పంచులు పీటా సింహాచలం వెంకట లక్ష్మ బాలరాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు లోతా భీమరాజు , అప్పలరాజు , బాసి , చిరంజీవి ముచ్చల రాజు గణేష్ రాజు సన్యాసిరావు స్వామినాయుడు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు నిలిచే ఉంటాయి...

●చరిత్ర సృష్టించడం కోసమే పుట్టిన మహానేత ఎన్టీఆర్...
●తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్ కీర్తి అజరామరం...

భారతీయ వెలుగు న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి18





చింతలపూడి పట్టణం వెలమపేట వద్ద ఎన్టీఆర్ ఘన నివాళులర్పించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ,
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మకుటం లేని మహారాజు స్వర్గీయ ఎన్టీఆర్ కీర్తి తెలుగుజాతి ఉన్నంతవరకూ అజరామరంగా నిల్చి ఉంటుందని ఎమ్మెల్యే రోషన్ అన్నారు, మహానుభావులు కొందరే ఉంటారని, చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని ఆయన అన్నారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, బన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల్లో చిరస్మరణీయుడు నందమూరి తారకరామారావు గారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే చెల్లిందని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే హైదరాబాదులోనే ఉంటారు, ప్రజలకు కనపడరు, ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు మాత్రమే కనపడతారు అనే నానుడి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాకముందు ఉండేదని, దానిని మార్చి సామాన్యులను ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, విద్యావంతులు ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. అందులో నేను ఉన్నందుకు అదృష్టం గా భావిస్తున్నాను అని అన్నారు, ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈనాటికి మన రాష్ట్రానికే కాదు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయని అన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. నదుల అనుసంధానం కోసం తమిళనాడుకు తెలుగు గంగతో నీళ్లు ఇచ్చినా, నేడు జరుగుతున్న ప్రాజెక్టులకు సంకల్పం చేసినా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మద్యం తాగి ఇరువురు యువకులు అనుమానాస్పద మృతి






భారతీయ వెలుగు న్యూస్, మదనపల్లి, పీలేరు, జనవరి 18:-
కె.వి పల్లి మండలం బండ వడ్డేపల్లి గ్రామంలో శనివారం రాత్రి బండ వడ్డేపల్లి గుట్టలో ఆరుగురు యువకులు మణికుమార్, పుష్పరాజ్,శ్రావణ్, అభిషేక్, వేణు, శివమణిమద్యం సేవించారు. కె.వి పల్లె మద్యం షాపులో 16 బీరు బాటిల్ల మద్యం కొనుగోలు చేసారు. కొద్దీ సేపటికే ఆ 6 గురి కి అస్వస్థత కాగా పీలేరు ఆసుపత్రికి తరలించే లోపే ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు మని కుమార్ (36) పుష్ప రాజ్(28). మద్యం ఎక్కువ సేవించడం వల్ల మృతి చెందారా....? ఎక్స్పైర్ అయిన మద్యం సేవించారా...? అన్న కోణంలో విచారిస్తున్న పోలీసులు.
పీలేరు ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మృతదేహాల వద్దకు బంధువులు చేరుకొన్నారు. తల్లితండ్రులు విలపిస్తున్నారు.
విషయం తెలుసుకున్న గర్నిమిట్ట పోలీసులు మరియు పీలేరు ఎక్సైజ్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## కుటుంబ సభ్యులతో అనంతపురం గంగమ్మ ను దర్శించుకున్న ఎస్ఐ శోభ

●ఎస్ఐని సన్మానించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18





లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం ఈడిగ పల్లె సమీపాన వెలసినటువంటి భక్తుల కొంగుబంగారం శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లి గుడిని ఆదివారం లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ శోభ కుటుంబ సభ్యులు తల్లి కుమార్తె కుమారుడు తో కలిసి గంగమ్మకి బోనాన్ని సమర్పించి గంగమ్మను దర్శించుకున్నారు శ్రీ అనంతపురం గంగమ్మ గుడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే శ్రీనివాసులు దగ్గరుండి ఎస్సైని దర్శనం చేయించి తన చాంబర్ కీ పిలిపించుకుని శాలువా కప్పి గంగమ్మ క్యాలెండర్ను ఇచ్చి పూలమాల వారి అమ్మవారితో వేయించి సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ శోభ మాట్లాడుతూ నెల వ్యవధి కాలం లోపల శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర ఘనంగా జరుగుతుందని ఆ జాతరకు నేను లక్కిరెడ్డిపల్లె పోలీస్టేషన్లో పనిచేయడం వలన ఆ తల్లికి నేను సేవ భాగ్యం కలుగుతుందని అది నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు మీ అందరి సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పై అధికారుల సహాయంతో నేను చూస్తానని జాతరకు వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మా పోలీస్ వారు చర్యలు తీసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామచంద్ర, యనమల విశ్వనాథ్ ఆదిమూలం రెడ్డి శేఖర్, గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు, ఆదిమూలం గంగయ్య, గంగమ్మ పూజారి చెల్లు గంగన్న, టీచర్ వెంకటేశ్వర్లు, గంటా వెంకటకృష్ణ మనీ, శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## బండారుగూడెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





బండారుగూడెం: భారతీయ వెలుగు ప్రతినిధి సురేష్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి వేడుకలు బండారుగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు:
ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి నాగరాజు మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు:
ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బేతాళ మాణిక్యాలరావు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు బేతలా రాంబాబు, ఫోనుగుమటి చంటి, జొన్నలగడ్డ బాలకృష్ణ, వీరంకి రామారావు, పులి కాశిబాబు, బేతలా వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకుంటూ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.

## లక్కీరెడ్డి పల్లెలో యన్ టీ ఆర్ 30వ వర్ధంతి కి ఘన నివాళులు అర్పించిన మదన్మోహన్, షఫీ నాయక్

●చెరిగిపోనిది నీ ఘనత
●మరపురానిది నీ మమత

లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18





లక్కిరెడ్డి పల్లెలోని తెలుగుదేశం నూతన కార్యాలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు30వ వర్ధంతి సందర్భంగా లకిడిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్ఎండి సేపినాయక్ ఎన్టీఆర్ కి ఘన నివాళి అర్పించారు వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మీయతను పంచుకున్న కారణజన్ముడు, అన్నగారు అనే పదానికి నిర్వచనం పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఒక శిఖరం ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు అలాగే తెలుగుదేశం కుటుంబ సభ్యులం అయినా మనందరం కూడా ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ పరిపాలనలో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారునివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ క్లస్టర్ కన్వీనర్ శంకరపు జయరాం ,మద్ది రేవుల సింగిల్విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, టిడిపి సీనియర్ నాయకులు మండ్ల రామాంజనేయులు,సిద్ధక వెంకట్రామిరెడ్డి,జనార్ధన్ రెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, బోసు యాదవ్, గోవిందు వెంకటేశు, కావలి ఆంజనేయులు, రెడ్డప్ప రెడ్డి, గన్మెన్ రాజు, యోగాంజనేయులు, బిజెపి కృష్ణయ్య, మూగి రమణ, మురికినాటి వెంకటరమణ, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మీడియా ఇంచార్జ్ టీచర్ వెంకటేశ్వర్లు,కోనేటి శ్రీను, టీచర్ రామచంద్ర, సహదేవ, రజాక్, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ముక్తార్ అహ్మద్, రిజ్వాన్, డీలర్ అన్వర్ భాష, ఓబులేసు, కుర్నూతుల శ్రీను, తుమ్మల మల్లికార్జున,కిరణ్, ఆదిమూలం గంగయ్య, పెండ్యం రామాంజనేయులు,అశోక్, మక్సుద్, నాగ శేషు, వివేకానంద రెడ్డి, గంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ నాయుడు, సునీల్,టిడిపి కార్యకర్తలు తదితరులు ఉన్నారులి

## తిమ్మాపురంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.

భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 18 ద్వారకాతిరుమల.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించి 30 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య , ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు , మాజీ ఎంపీటీసీ సభ్యులు కూచింపూడి శ్రీనివాసరావు , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , పంచాయతీ వార్డు సభ్యులు, మాంద్రాజు ప్రభాకర్ , క్లస్టర్ ఇంచార్జ్, పాకలపాటి మధు , గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు, మల్లాది రాము , సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ , కానుమిల్లి విష్ణు , వాసిరెడ్డి గాంధీ , గ్రామ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతపురం గంగమ్మ దేవాలయ అర్చకుల మార్పు కార్యక్రమం నిర్వహించిన కార్యనిర్వాహణ అధికారి కే శ్రీనివాసులు

ముఖ్యఅతిథిగా ఎస్ఐ శోభ

లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18





లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసినటువంటి శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు ఎన్నో సంవత్సరాలుగా అనాదిగా వస్తున్నటువంటి సాంప్రదాయ ప్రకారం యాదవ సోదరుల మూడు కుటుంబాల అర్చకుల మార్పు గంగమ్మ జాతరకు నెల ముందు జరిగే పారాట యట ఉత్సవముందు రోజు జరుగుతూ వస్తున్నది అలాగే ఈ వసంతంలో కూడా 2026వ సంవత్సరం జరగబోవు గంగమ్మ జాతరకు 2025 వ సంవత్సరం అర్చకులుగా పనిచేసిన
చెల్లు గంగన్న తండ్రి బసన్న నుండి ఆదిమూలం చిన్నప్ప తండ్రి గంగన్న కు కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు సమక్షంలో అర్చకత్వం మార్పు కార్యక్రమం జరిగినది కార్యనిర్వహణాధికారి కే శ్రీనివాసులు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అర్చకులుగా నిర్వహించిన చెల్లు కుటుంబ సభ్యుల నుండి ఆదిమూలం కుటుంబ సభ్యులకు అర్చకత్వం 2026 సంవత్సరంనకు బదలాయించడం జరిగినది ఈ కార్యక్రమం ఇరు కుటుంబాల సమ్మతితో , సంతకాలు సేకరించి అమ్మవారి నగలు, దేవాలయంలో ఉన్నటువంటి పరికరాలు, అమ్మవారి వస్తువులు, దేవాలయం తాళం చెవి ఆదిమూలం చిన్నప్పుడు అందించడం జరిగినదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామచంద్ర ఆదిమూలం రెడ్డి శేఖర్ సోడి వెంకటేశ్వర్లు సోడి బోసు బాబు ఆదిమూలం గంగయ్య, చెల్లు గంగన్న చెల్లు భాస్కర్, యనమల విశ్వనాథ్, టీచర్ వెంకటేశ్వర్లు, మనీ, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని బలవర్ణం మరణం.

కుందుర్పి ,జనవరి, 18, భారతీయ వెలుగు న్యూస్:
కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని శె ట్టూరు మండలం అయ్యగార్ల పల్లిలో కంపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో మండల పోలీసులు తెలిపిన వివరాలు ఇలా. మండలంలోని అయ్యగారుల పల్లి గ్రామ నివాస అయిన బోయ ఓబులేసు తండ్రి పేరు బోయ ఈరన్న అన్న అతను మద్యానికి బానిస అయి తన భార్య పిల్లలను పట్టించుకోని వాడు కాదని తెలిపారు.
ఈ క్రమంలో తన సొంత ఊరు కర్ణాటక రాష్ట్రం చెల్లికెర తాలూకా మారేంపల్లికి పోయి ఈనెల 14న అయ్యగారి పల్లి గ్రామానికి వచ్చినాడని వివరించారు. అప్పటికే ఆయన పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడని చెప్పారు.. ఈనెల 16న తన భార్య బంధువుల ఊరు నుండి వచ్చి తనకి అన్నం పెట్టగా మృతుడైన ఓబులేసు అన్నం తినలేదని అన్నారు. కానీ అదే రోజు రాత్రి మృతుడి భార్య మరి కొడుకు అన్నం తిని పడుకున్నారని తెలిపారు. తద్వారా అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మృతుని కొడుకు బాత్రూమ్ కని నిద్రలేచి తన అమ్మతోపాటుగా బయటికి పోయి చూడగా తన ఇంటికి పక్కన ఉన్న కంపచెట్లకు మృతుడు ఉరివేసుకుని వేలాడుతూ ఉన్నాడని , వెంటనే అప్రమత్తమైన వారు మృతుడిని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనిపోయినారని తెలియజేశారు. అక్కడ డ్యూటీ డాక్టర్ మృతుని పరీక్షంచి చనిపోయి ఉన్నాడని, ఈ విషయంపై మృతుని భార్య బోయ, సరోజమ్మ అయ్యగార్లపల్లి గ్రామ శెట్టూరు మండలం అను ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ ఇస్మాయిల్ తెలిపారు.

## రేపు మదనపల్లిలో జిల్లా ఎస్పీ గారి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

భారతీయ వెలుగు న్యూస్, మదనపల్లి, జనవరి 19:-



అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని పరిష్కరించేందుకు రేపు (సోమవారం) మదనపల్లిలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రా+వా) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, స్వయంగా పాల్గొని బాధితుల నుండి అర్జీలను స్వీకరిస్తారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న బాధితులు, ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఫిర్యాదు చేయదలచిన వారు తమ సమస్యలకు సంబంధించిన పత్రాలతో జనవరి 19వ తేదీ సోమవారం ఉదయం మదనపల్లిలోని డీఎస్పీ కార్యాలయానికి రావాలని తెలియజేయడమైనది.

## ఎన్టీఆర్ భారతీయ చలన చిత్ర సీమలో నెంబర్1పాన్ ఇండియా మూవీ స్టార్

●ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించిన కళాకారులు అభిమానులు

భారతీయ వెలుగు న్యూస్,విశాఖపట్నం,జనవరి19,




,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ,, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ,,పద్మశ్రీ,,నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భముగా పలువురు కళాకారులు ఎన్టీఆర్ సినీ రాజకీయ అభిమానులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,, ఈ సందర్భముగా ఎన్టీఆర్ దేశంలోనే మొట్ట మొదటి పాన్ ఇండియా మూవీ స్టార్ అని వ్యాఖ్యానించారు,,ఎన్టీఆర్, అంజలి దేవి, జమున జంటగా నటించినా ,సంతోషం చిత్రం ఒకే సారి తెలుగులో గు హిందీ భాషల్లో రిలీజ్ అయ్యి విజయం సాధించింది,,దీనికి ముందుగా ఎన్టీఆర్ భానుమతి జంటగా నటించినా భానుమతి కథానాయిగా నటించినా చిత్రం కూడా హిందీ తెలుగు భాషల్లో మంచి విజయం సాధించింది చెప్పారు,,

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 19, 2026

# గన్నవరంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు - నివాళులర్పించిన నేతలు

**గన్నవరం భారతీయ వెలుగు ప్రతినిధి సురేష్**

కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని సామాన్యులకు చేరువ చేసిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు . గన్నవరం మండలం వెంకట నరసింహ పురంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి వెంకట బాలవర్ధన్ రావు తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం నియోజక వర్గంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి, పేదవాడికి వరి అన్నం పెట్టిన దైవం ఎన్టీఆర్ అని కొనియాడారు. అలాగే, 1985లో ఆడబిడ్డలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన చట్టాన్ని తెచ్చింది ఎన్టీఆర్ అనే అన్నారు. చట్టాన్ని ధిక్కరిస్తూ జగన్మోహన్ రెడ్డి తన సొంత చెల్లికి ఆస్తి ఇవ్వకపోవడం సిగ్గుచేటని, వెంటనే ఆమెకు తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, దాని ఆవిష్కరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేదా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానిస్తామని వెల్లడించారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.....మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి బాలవర్ధన్ రావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడని, సామాన్యులకు సైతం రాజకీయ అధికారాన్ని అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. పార్టీ స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎదిరించిన ధీశాలి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన చేతుల మీదుగా బి-ఫారమ్ అందుకుని ఎమ్మెల్యేలుగా ఎన్నికవ్వడం గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు యన్.బి.యం మురళీకృష్ణ, గన్నవరం ఏ.యం.సి ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు



గూడపాటి తులసి మోహన్, కేసరపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు కోసూరి వెంకటేష్, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, జాస్తి శ్రీధర్, మొవ్వ వెంకటేశ్వరరావు, బోడపాటి రవికుమార్, పుట్టా సురేష్, మేడేపల్లి రమ, కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, గుజ్జర్లపూడి బాబురావు, షేక్ రఫీ, పాలడుగు మల్లిఖార్జునరావు, జొన్నలగడ్డ సుధాకర్, తిరువీధి నరేష్, అన్నే హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, పడమట రంగారావు, నిమ్మకూరి మధు, జాస్తి మురళి, కాసర్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, కేసరపల్లి గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మ మౌనిక, గండికోట సీతయ్య, కొమ్మారెడ్డి రాజేష్, చిన్నాల లక్ష్మ నారాయణ, కలపాల కుమార్, కుందేటి చంద్రశేఖర్, మల్లారెడ్డి కిషోర్,దేవినేని సులోచన, ఉయ్యాల మరియమ్మ, జాస్తి రేణుక, అన్నే జ్యోతి లక్ష్మ, శివపార్వతి, దాసరి శ్వేత, చేబత్తిన సుజాత, పాలడుగు జ్యోతి, కొణతం

# ఎన్టీఆర్ 30వ. వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**భారతీయ వెలుగున్యూస్, మాచర్ల, జనవరి 18;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పార్క్ సెంటర్ లో నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద వర్ధంతి సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు,యెనుముల కేశవరెడ్డి,కజ్జం సైదయ్య,మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి,బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు,మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం



నాయక్,కొమెర అనంతరాములు,షేక్ మోసిన్,షేక్ జానీ (శ్రీనివాస మహల్)కంభంపాటి అనిల్, టిడిపి యూనిట్ ఇంఛార్జ్ లు, బూత్ ఇంఛార్జ్ లు, టిడిపి కౌన్సిలర్స్ ,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ,కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# పేద వారీ ఆకలి తీర్చిన మహనీయుడు అన్న ఎన్టీఆర్

**●మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఒక శక్తి ఎన్టీఆర్**

**●రెడ్డయ్య యాదవ్, పోల్ రెడ్డి సుబ్బారెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18**

ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డి పల్లె మూడు రోడ్ల సర్కిల్ నందు లక్కిరెడ్డి పల్లె టిడిపి నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్,మాజీ డిసిసిబి డైరెక్టర్ పోల్ రెడ్డి సుబ్బారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఒక శక్తి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని, పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, కొనియాడారు అలాగే ఆయన ఆశ సాధనాలను ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని కార్యకర్తలను కోరారు

..సినిమాల్లో నటుడుగా నే కాదు, తెలుగు ప్రజల ఆత్మగౌరవంగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్



పౌరాణిక పాత్రల ద్వారా తెరపై దైవత్వానికి రూపం ఇచ్చిన ఆయన, రాజకీయాల్లోకి అడుగు పెట్టి తెలుగు జాతికి బలమైన గొంతుకగా నిలిచారు. నటుడిగా, నాయకుడిగా కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాన్నారు

మన సంస్కృతి, భాష, గుర్తింపులో ఆయన జీవిస్తూనే

ఉన్నారు. తెలుగు తల్లి ముద్దుబిడ్డ అయిన ఎన్టీఆర్ వారసత్వం తరతరాలకు మార్గదర్శకం అన్నారు

అనంతరం పరిశుద్ధ కార్మికులకు టిడిపి నాయకుల తో కలసి బట్టలు పంపిణీ చేసి తరువాత లక్కిరెడ్డి పల్లె గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులు లకు పండ్ల ను పంపిణీ చేసినారు...

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్, నియోజకవర్గ మైనార్టీ సెల్



జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు, భాస్కర్ రెడ్డి, చెరువు గొర్ల మోహన్ రెడ్డి,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ భాస్కర్,గోర ,పటాన్ సాదుల్లా , దండే శ్రీనివాసులు,చిర్ల సుధాకర్ యాదవ్,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,ధర్మరాజు,ధర్మ రెడ్డి , గురుమూర్తి,సుబ్బరాజు, అశోక్,రామకృష్ణ,రామయ్య, జొన్న శ్రీనివాసులు,అహ్మద్ అలీ ,మహేష్, కుళ్ళాయప్ప ,బాబు,శివ మల్లి నాయుడు, మల్లి నాయుడు,రవీంద్ర నాయుడు, నసరుద్దీన్,ఎ చలపతి నాయుడు,చంద్రశేఖర్ నాయుడు, టి చలపతి నాయుడు,కృష్ణ,శోభ శ్రీను,ఆంజనేయులు, రామాంజినేయులు, మధు,అన్వర్, సునీల్ తదితరులు

# తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు





**●రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్**

**●మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18:**

తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయచోటి పట్టణం, డి.అబ్బవరం గ్రామం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.....తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా ఆయన అందరి మనస్సుల్లో చిరస్థాయిగా ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో మన ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ఆయన కృషి మరువలేనిదన్నారు. పేదల పెన్నిది,తెలుగువారిఆత్మగౌరవాన్నిఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. అప్పట్లో రూ.2 కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షమ పథకాలతో..చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు.

# ముక్కా వారి బారి అన్నదానం

**రైల్వే కోడూరు భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా, ఓబులవారి పల్లి మండలం, చిన్న ఓరంపాడు గ్రామ నివాసులైన ముక్కా ఆది నారాయణ రెడ్డి శ్రీమతి ముక్కా రామ సుబ్బమ్మ దంపతుల ముద్దుల మనుమరాలు, అలాగే ఎన్.ఆర్.ఐ లండన్ నివాసులు లండన్ దేశంలో స్థిర పడిన గొప్ప దయా హృదయం గల ముక్కా పూర్ణ చంద్ర రెడ్డి , శ్రీమతి ముక్కా శిరీష రెడ్డి దంపతుల ఏకైక ముద్దుల కుమార్తె చిన్నారి నాగ వెంకట జాహ్నవి రెడ్డి కి 8వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన



ఆశ్రమం నందు 18/01/2026 భారీ అన్నదాన కార్యక్రమం జరిపించి చిన్నారి ముక్కా . నాగ వెంకట జాహ్నవి రెడ్డి 8వ జన్మదిన వేడుకలు ఆశ్రమం వాసులకు ప్రత్యేక కనుల పండుగ ముందస్తు ఉగాదిని తలపించే విధంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో జరిపించారు ఎంతోమంది ఆకలి తీర్చిన ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామ నివాసులు ముక్కా ఆదినారాయణ రెడ్డి, ముక్కా రామ సుబ్బమ్మ దంపతుల కుమారుడు, మరియు కోడలు, ఎన్. ఆర్. ఐ ,లండన్ దేశం నుండి గొప్ప దానగుణం కలిగి ముక్కా. పూర్ణచంద్రారెడ్డి, ముక్కా .శిరీష రెడ్డి, దంపతులు కుమార్తె ఏకైక ముద్దుల కుమార్తె ముక్కా నాగ వెంకట జాహ్నవి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంతోమంది పేదల ఆకలి తీర్చారు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, డైరెక్టర్ లోకేష్ బాబు, వర్కింగ్ మేనేజర్ వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు విజయభారతిరెడ్డి, విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మక రెడ్డి అన్నదాన కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. పెళ్లిరోజులకు మరి ఎన్నో శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు 9703105755, 7382868619, 9030068619, 7893603901, 8501005384,9440883354.

# ద్వారకాతిరుమల టిడిపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.

**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 18 ద్వారకా తిరుమల.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రిగా చేసి తెలుగు వాడి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ద్వారకాతిరుమల వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ద్వారకాతిరుమల గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు

ఈ కార్యక్రమంలో గోపాలపురం. నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి ,గ్రామ



పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు , ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు , సీనియర్ నాయకులు పాకనాటి శ్రీమనారాయణ ,గోరంట్ల చంద్రశేఖర్ , వెంకటేశ్వర రావు,నాగు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం

**ఒంటిమిట్ట భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18:**





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మృకశీడా ఆశ్రమం వద్ద ఉన్న అనాధాశ్రమం వృద్ధులకు అన్నదానం స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టిడిపి బండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ కో కన్వీనర్ కట్టా సుబ్బరాయుడు కొండమాచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడుసాదు శ్రీనివాసులు చంద్రపాల్ యూనిట్ ఇన్చార్జి రాజారెడ్డి కొత్తపల్లి శీను యాలుసు

## స్వర్గీయ నందమూరి తారక రామరావు వర్ధంతి కి ఘన నివాళులు తెలిపిన ఒంటిమిట్ట టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్





**ఒంటిమిట్ట, భారతీయ వెలుగు న్యూస్, జనవరి 18:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మైనార్టీ నాయకుడు గఫార్ రెహమాన్ మాట్లాడుతూ మూడు వందలకు పైగా చిత్రల్లో పురాణ పాత్రలు పోషించి ప్రతి తెలుగు హృదయ లలో శాశ్వతగుర్తును ముద్రించాడు. రాజకీయాలకు ఎదురోడ్డి తెలుగుదేశం పార్టీ స్థాపించి,చైతన్య రధం పై ప్రజల్లోకి దిగాడు.తెలుగు గౌరవం కాపాడాడు సినిమా సామ్రాజ్యం నుండి చైతన్య రధం వరకు ప్రజల గుండెల్లో మసకబారని తేజస్సుల... కే జి బియ్యం 2రూ. కే, పాలు పంపిణి, మహిళలకు సమాన హక్కు ఆయన ప్రవేశ పెట్టిన సంక్షమపథకాలు నేటికి ఆదర్శనీయం.పేదల పోరాటంలో రాముడిలా నిలిచి పోరాడిన మహాపురుషుడు తెలుగుభాష గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంచేశాడు ఇంతటి మహనీయునికి భారతరత్న ఇవ్వకపోవడం చాలా బాధాకరం. భారత ప్రభుత్వం ఇప్పటికైనా భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు అలాగే ఒంటిమిట్ట లో నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భక్తి శ్రద్ధలకు, ఆధ్యాత్మికతకు, మతసామరస్యానికి ప్రతీక నీలకంఠరావుపేట దర్గా..

**● వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రామాపురం భారతీయ వెలుగు న్యూస్ జనవరి 18**

భక్తి శ్రద్ధలకు, ఆధ్యాత్మికతకు, మతసామర స్యానికి ప్రతీక నీలకంఠరావు పేట దర్గా అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం నీలకంఠరావుపేట దర్గా నందు జరిగిన శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ సప్తమ ఆరాధన మహోత్సవం సందర్భంగా సద్గురు దర్గా స్వామీజీ, సద్గురు దర్గా మాతాజీల మహా సమాధులను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్గాలోని గురువులు తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డిని ఆశీర్వదించారు. ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరగడం అభినందనీయమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.





# చలో జమ్మికుంట తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ మహా ర్యాలీతో ప్రభుత్వంపై గట్టి హెచ్చరిక

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 18**

తెలంగాణ రాష్ట్రంలో లెదర్ రంగానికి, ముఖ్యంగా మాదిగల జీవనాధారమైన (ఎల్.ఐ.డి.సి.ఏ.పి ) పరిరక్షణ, అభివృద్ధి కోసం తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 18 డిసెంబర్ 2026 న జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన చలో జమ్మికుంట మహా ర్యాలీ చారిత్రాత్మకంగా విజయవంతమైంది. ఉదయం 11 గంటల నుంచి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌరస్తా విగ్రహం వరకు కొనసాగింది.

ఈ మహా ర్యాలీలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన లెదర్ మాస్టర్స్, ఆర్టిజన్స్, నిరుద్యోగ యువత, మహిళలు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా గళమెత్తారు. "మాదిగల హక్కులు సాధించాలి", "ఎల్.ఐ.డి.సి.ఏ.పి భూములు కాపాడాలి", "లెదర్ పరిశ్రమలు ప్రారంభించాలి" అనే నినాదాలతో జమ్మికుంట పట్టణం మార్మోగింది.



ఎల్.ఐ.డి.సి.ఏ.పి పునఃరుద్ధరణే లక్ష్యం

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి మాట్లాడుతూ, మాదిగల ఆర్థిక అభివృద్ధికి పునాది అయిన ఎల్.ఐ.డి.సి.ఏ.పి సంస్థను నిర్వీర్యం చేసి భూములను కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. వెంటనే ఎల్.ఐ.డి.సి.ఏ.పి ను కార్పొరేషన్‌గా పునఃరుద్ధరించి చైర్మన్, డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు:

జమ్మికుంటలోని 25 ఎకరాల భూమిలో లెదర్ ఇండస్ట్రీని తక్షణమే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన మాస్టర్స్ ఢ ఆర్టిజన్స్‌కు శాశ్వత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.




ఎల్.ఐ.డి.సి.ఏ.పి భూములు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చట్టం తీసుకురావాలి. హైడ్రా తరహా ప్రత్యేక చట్టం అమలు చేయాలి.

గచ్చిబౌలి ప్రాంతంలోని 43 ఎకరాలలో 18 ఆగస్టు 2025 న జారీ చేసిన ప్రభుత్వ జీవో ద్వారా ఐఓసీఎల్ పెట్రోల్ బంకులకు 3.21 ఎకరాలను 33 సంవత్సరాల లీజుకు ఇవ్వడం మాదిగలకు తీరని అన్యాయమని పేర్కొంటూ జి.ఓ ఆర్ టీ నంబర్ 137 ను వెంటనే రద్దు చేయాలి.

ఆ భూమిలో 50 అంతస్తుల యూనిట్ మాల్ నిర్మించి అందులో మాదిగలకు 50 శాతం వాటా కేటాయించాలి.

ఎల్.ఐ.డి.సి.ఏ.పి ప్రస్తుత టీజీఎల్ పీసీ ని కార్పొరేషన్‌గా మార్చి పూర్తి స్థాయి పాలన వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

కార్పొరేషన్‌కు 12 వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పరిశ్రమలు, ట్రైనింగ్ సెంటర్లు, మెగా పార్కులు ఏర్పాటు చేయాలి.

తెలంగాణలో రెండు మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేసి ట్రైనింగ్ పొందిన మాస్టర్స్, ఆర్టిజన్స్, నిరుద్యోగ మాదిగ యువతీ-- యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.

ముఖ్య అతిథుల ప్రసంగాలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఆరెపల్లి రాజేందర్, డాక్టర్ రాజమౌళి (సివిల్ సర్జన్) పాల్గొని మాట్లాడారు. మాదిగల అభివృద్ధి కోసం లెదర్ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు.

భారీ పాల్గొనింపు

ఈ ర్యాలీలో తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ జనరల్ సెక్రటరీ మొలుగు రాజు, వైస్ ప్రెసిడెంట్స్ హమీల్పూర్ రవీందర్, చిట్యాల మొగిలి, జన్నె కొండయ్య, ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, జాయింట్ సెక్రటరీలు ఓం ప్రకాష్, మడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్, దేవర నోమ రాజు, గంగారం శ్యామ్, మిక్కీ టీం అధ్యక్షులు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు సత్యేంద్ర, సెక్రటరీ ప్రవీణ్ పాల్గొన్నారు.

అలాగే జమ్మికుంట మలుపు చర్మకారుల సొసైటీ అధ్యక్షులు రామంచ రాజారాం, కరీంనగర్ నుంచి కలవల శంకర్, మందమర్రి, కుమారస్వామి (స్టేషన్ ఘన్పూర్), సైదులు, రమేష్ (నల్గొండ) తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ట్రైనింగ్ పొందిన మాస్టర్స్ ఢ ఆర్టిజన్స్ సరోజన, శారదా, విజయతో పాటు 300 మందికి పైగా మహిళలు పాల్గొని ర్యాలీని ఘనంగా విజయవంతం చేశారు.

కృతజ్ఞతలు

ఈ మహా ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ జనరల్ సెక్రటరీ మొలుగు రాజు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి చేరికల వెల్లువ

**– 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పంతాటి రవీందర్**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 18**

జమ్మికుంటలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజా మద్దతు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతూ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ముఖ్యంగా బీజేపీ నుంచి కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పంథాటి రవీందర్ అధికారికంగా బీజేపీ పార్టీకి గుడ్‌బై చెప్పి, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ పద్ధతిలో కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన వొడితల ప్రణవ్, హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోందని, వాటికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. పేదలు, కార్మికులు, మహిళలు, యువత, రైతులు అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలను కూడా సమగ్రంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రణవ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పంథాటి రవీందర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి దృక్పథం నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. జమ్మికుంట పట్టణం, ముఖ్యంగా 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకత్వంతో కలిసి పనిచేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ చేరికల కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న ఈ తరహా చేరికలు జమ్మికుంట రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య. దేశిని కోటి.సాయిని రవీందర్. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుంకర రమేష్. ములుగురు సదయ్య. అరుకాల వీరేశలింగం. తదితరులు పాల్గొన్నారు

# శునకానికి నిలువెత్తు బంగారం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 18:**





పెంపుడు శునకం ఆరోగ్యం కుదుటపడాలని మొక్కులు మొక్కిన ఓ వ్యక్తి ఆ శునకానికి నిలువెత్తు బంగారం (బంగారంలా భావించే బెల్లం) సమర్పించి సమ్మక్క సారక్క వన దేవతలకు మొక్కు తీర్చుకున్నాడు. ఈ విచిత్ర సంఘటన ఆదివారం పెద్దపల్లి పట్టణంలో జరిగింది. శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు శునకం భైరవకు గత నెల సుస్తీ చేసింది. తీవ్ర అనారోగ్యంతో ఏమి తినకుండా అస్వస్థకు గురైంది. ఆ సమయంలో అతనికి ఏమి తోచక సమ్మక్క సారక్క దేవతలకు మొక్కుకున్నాడు. శునకం ఆరోగ్యం కుదుట పడితే జాతర సమయంలో నిలువెత్తు బంగారం సమర్పిస్తానని సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు మొక్కుకున్నాడు. మొక్కిన రెండు రోజులకే భైరవకు ఆరోగ్యం కుదుటపడింది. మొక్కు నెరవేరింది. కాబట్టే కుక్కకు నిలువెత్తు బంగారం సమర్పించానని కాసర్ల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి కోట మల్లేష్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, సభ్యులు బొడ్డు సుమన్ బొడ్డుపల్లి రవి, బండ రాజయ్య, కొమరిశెట్టి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీధర్ సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం.

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**



మున్సిపల్ ,కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లీం మెజారిటీ ఓట్స్ సంబంధించిన డివిజన్ లలో 30 శాతం ముస్లింలు ఉన్న డివిజన్స్ లలో గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసినవారు, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకాలంలో పని చేసిన సీనియర్ నేతలకు పార్టీ టికెట్ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్, అహ్మద్, లయీఖ్ ఖాద్రీ ,అబ్దుల్ రహ్మాన్, అహ్మద్ ,ఆలీ ,మోసిన్, ఎండీ కలిముద్దీన్, సయ్యద్ ఖమరోద్దీన్, హాజీ షెబాన ,మొహమ్మద్ ఖాజా ఖాన్, ఫిరోజ్ ,మెరాజ్, జమీల్, ఇమ్రాన్ బషీర్ అబ్దుల్ బారి అజీం ముజాహిద్ శాహిన్న షాహేబాజ్ హసీనా సిరాజ్ ఆరిఫ్ ఆలీ అబ్దుల్ గఫార్ షాకీర్ సలీం మాసూమ్ ఖాన్ ఖాజా ఖాన్ ఖలీల్ జక్కి అజ్మత్ అహ్మద్ హనీఫ్ విఖార్ ఖాజా మొహమ్మద్ జాఫర్ గౌస్ ఇక్రం ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# వంతాటి అరవిందు జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించిన ప్రణవ్ బాబు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 18**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన పంతాటి రవీందర్ కుమారుడు పంతాటి అరవిందు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ శు భసందర్భంగా హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు ప్రత్యేకంగా హాజరై, పంతాటి అరవిందును శాలువతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ, యువత రాజకీయంగా, సామాజికంగా ముందుకు రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పంతాటి అరవిందు లాంటి యువకులు సేవాభావంతో ప్రజల మధ్య ఉండి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు ప్రాధాన్యత ఇస్తుందని, భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువత పాత్ర కీలకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారు పంతాటి



అరవిందును ఆశీర్వదిస్తూ, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని కోరుకున్నారు. పంతాటి కుటుంబం జమ్మికుంట ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే కుటుంబంగా మంచి పేరు తెచ్చుకుందని, అలాంటి కుటుంబంలో పుట్టిన అరవిందు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని వారు సూచించారు.

జన్మదిన వేడుకల సందర్భంగా పంతాటి అరవిందు మాట్లాడుతూ, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్ బాబు కి, సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య కు, ఇతర నాయకులు, కార్యకర్తలు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిన ఆదరణ, ఆశీస్సులు తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ జన్మదిన వేడుకలు యువత, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఉత్సాహంగా కొనసాగి, కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, యువత ఉత్సాహాన్ని ప్రతిబింబించాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆరవ వార్డు లో వార్డుకు చెందిన వారినే గెలిపించు కుంటాం

**– పార్టీ ఏదైనా సరే వార్డు కి చెందిన వారై ఉండాలి**

**భారతీయ వెలుగు, అందోలు (జనవరి 18)**



అందోల్ జోగిపేట మున్సిపల్లో 6వ వార్డ్ కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థి నిలిచిన ఆ వార్డ్ కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అలాంటి వ్యక్తినే మేము గెలిపించుకుంటామని గ్రామ ప్రజలు వ్యక్త పరుస్తున్నారు.

గత ప్రభుత్వంలో ఆరో వార్డు నుంచి సంబంధించిన వ్యక్తి కావాలని ఓటర్లు ఒక ఉద్దేశం తో ఆవ్యక్తిని గెలిపించుకున్నారు. ఇప్పుడు అదే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో కూడా గ్రామ ప్రజలు అదే ఎవ్వరైనా సరే ఆరో వార్డు కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అని ఆరో వార్డు ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.. ఏ పార్టీకి సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థి ఎవరైతే ఆరోవార్డ్ నుంచి బరిలో ఉంటారో అలాంటి వ్యక్తికి ఈ సారి ఓటు వేస్తామని గ్రామ ప్రజలు వారి అభిప్రాయాన్నీ ఒకరికి ఒకరు పంచుకుంటున్నారు.

# ఆరవ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకురాలు జెల్ల అశ్విని

**– మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.**

**భారతీయ వెలుగు, అందోలు (జనవరి 18)**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి , యువ నాయకురాలు జెల్ల అశ్విని బరిలో ఉంటున్నానని ఆమె తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని యువ నాయకురాలు అన్నారు. మోసపూరితమైన పార్టీలకు నమ్మకుండా నాకు అవకాశం ఇవ్వండి, మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి జెల్ల అశ్విని అన్నారు.



# దెయ్యాలు - హారర్ కథలంటే భయం!

'ది రాజాసాబ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి దక్కుతున్న ప్రశంసలు తనకెంతో ఆనందాన్నిస్తోంది అంది నటి నిధి అగర్వాల్. ఈ సినిమా కోసం తామంతా మూడేళ్లు కష్టపడ్డామని.. ఆ కష్టానికి ప్రేక్షకులు మంచి ఫలితాన్ని ఇచ్చారని.. ఆరంభంలో దీనికి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఇప్పుడు ప్రతిఒక్కరూ సినిమాని ఆస్వాదిస్తున్నారని తెలిపింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇది ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తున్న నేపథ్యంలో నిధి అగర్వాల్ బుధవారం విలేకర్లతో ముచ్చటించింది.

"దర్శకుడు మారుతి నాకీ కథ వినిపించినప్పుడే ఇది కచ్చితంగా ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుందని అర్థమైంది. అన్ని తాంత్రిక విద్యలు తెలిసి.. సైకలాజికల్‌గా మైండ్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని హీరో దైవికంగా ఎలా ఎదుర్కొన్నాడన్నది మారుతి కొత్తగా చూపించారు. స్క్రిప్ట్ విన్నప్పుడు నాకదే వినూత్నంగా అనిపించింది. దీనికి ముందు నేను చేసిన 'హరి హర వీరమల్లు'లో రాకుమారిగా నటించా. ఈ సినిమాలో బెస్సీ అనే నన్ పాత్ర పోషించా. ఈ పాత్రని నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేశా. అయితే ఒకే సమయంలో అటు పవన్ కల్యాణ్ చిత్రానికి.. ఇటు ప్రభాస్ సినిమాకి పని చేయాల్సి రావడం వల్ల నాకు సరైన నిద్ర కూడా ఉండేది కాదు. ఆ టైమ్‌లో 'రాజాసాబ్' బృందం నాకెంతో సహకరించింది. సెట్‌లో నన్ను బాగా చూసుకునేవాళ్లు. అందుకే ప్రభాస్ కూడా ప్రీరిలీజ్ వేడుకలో 'నిధి అగర్వాల్ అంటే సెట్‌లో అందరికీ ఇష్టమ'ని చెప్పారు".

# నేడు జరగబోయే భారీ ప్రదర్శనలు జయప్రదం చేయండి

**– సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలపిలుపు**



**చిగురుమామిడి మండలం. జనవరి 18, భారతీయ వెలుగు**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నిన్న ప్రారంభమైన జీప్ జాత చిగురుమామిడి మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది. స్థానిక బస్టాండ్ వద్ద జాత ఆశ వర్కర్స్,హమాలి,ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతీ వర్కర్స్ తదితరులు స్వాగతం పలికారు అనంతరం సభ జరిగింది.ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, రైతు సంఘము జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ లు మాట్లాడుతూ 4 లేబర్ కోడు లు రద్దు చేసింది, రైతుల నడ్డి విరిచే విదంగా నూతన విత్తన చట్టం , విద్యుత్ చట్టం తెచ్చింది, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త రామ్ జి చట్టాన్ని తెచ్చి పేదల ను ముంచుతుంది, ఈ సమస్యల పైన నేడు ఉదయం 11గంటలకు తెలంగాణ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు బారి ప్రదర్శనలు చేసి బారి ధర్నా చేయబోతున్నాము, ఈ ధర్నాకు చిగురుమామిడి ప్రాంతంలోని రైతులు వ్యవసాయ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు వేలాదిగా పాల్గొని కార్మికుల రైతుల సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ ధర్నాల తో ప్రభుత్వం స్పందించకుంటే ఈ మూడు సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పేద ప్రజలందరినీ ఐక్యం చేసి సమరశీలమైన పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది.చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ,అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నది కోరారు.కార్పొరేట్ లక్షల కోట్లు మొండి బకాయిలుగా బ్యాంకులకు రుణపడి ఉన్నారు. ప్రస్తుత నాలుగు లేబర్ కోడ్స్ వల్ల మరిన్ని వేల కోట్లు సంపాదించుకోవడానికి కార్మికుల వాస్తవ జీవన ఆదాయం తగ్గించడానికి మాత్రమే ఈ లేబర్ కోడ్స్ ఉపయోగపడతాయి.29 చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ పార్లమెంట్లో ఉపసంహరించుకునే వరకు సమైక్య ఉద్యమం కొనసాగుతుంది.2025 విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ ఛార్జీలు కేంద్రం విద్యుత్ రెగ్యులర్ కమిషన్ ద్వారా నిర్ణయిస్తుంది. స్మార్ట్ మీటర్లు పెట్టి టారిఫ్ రెట్లు ముందుగానే వసూలు చేస్తారు. ఉచిత విద్యుత్తు రద్దు చేస్తారు.క్రాస్ సబ్సిడీ రద్దు అవుతుంది. విదేశాల నుండి విద్యుత్ దిగుమతి చేసుకొని రాష్ట్రాల హక్కులను పూర్తిగా తొలగించి కార్పోరేట్ సంస్థలకు ఉత్పత్తి, సరఫరా పంపిణీ వ్యవస్థలను అస్తవస్తం చేసుకుని లక్షల కోట్ల లాభాలు సంపాదించుకోవడానికి ఈ విద్యుత్ సవరణ చట్టాన్ని రూపొందించారు .కాబట్టి దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడులను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, వీ బి రామ్ జి చట్టం,భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి, అనురంగంలోకి ప్రవేట్ కంపెనీలకు అనుమతి ఇస్తూ అనుచట్టం చేసింది.ఈ కార్యక్రమంలో జxఖ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ శ్రీలత,,రైతు సంఘం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, రాయికంటి శ్రీనివాస్, సిఐటీయూ మండల కన్వీనర్ శ్రీకాంత్, ఆశ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు, నాగలి పద్మ ప్రియాంక, నాయకురాలు కల్పన పుష్ప సునీత శ్వేత లక్ష్మి, గ్రామపంచాయతీ నాయకులు రమేష్. అమాలి కార్మిక సంఘ నాయకులు జక్కుల మొగిలి విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ద్వారా పేద ప్రజలకు తగ్గిన ఆర్థిక భారం

**– గృహ జ్యోతి పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు**
**– గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు పత్రాలు అందచేసిన మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్**



**చిగురుమామిడి. జనవరి 18,భారతీయ వెలుగు**
గృహజ్యోతి పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల లో భాగంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని చిగురుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కింద 52, 82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లు ద్వారా లబ్ధిపొందుతున్నాయన్నారు. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూపాయలు 3,593 కోట్ల రూపాయలను ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు చెల్లించింది అన్నారు. కాంగ్రెస్ నాయకులు మరియు విద్యుత్ ఉద్యోగులతో కలిసి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గృహ జ్యోతి గ్రీటింగ్స్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా గీకురు రవీందర్ తెలిపారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,కక్కెర్ల సంపత్ గౌడ్ ,ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్ దాసరి రాములు, లైన్మెన్ ఆడెపు లక్ష్మినారాయణ, అసిస్టెంట్ లైన్ మెన్ మేడిపల్లి సామ్రాజ్యం, జూనియర్ లైన్ మెన్ రాకేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఖమ్మం కు బయలుదేరిన వాహనాలపై పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు



**భారతీయ వెలుగు జనగాం జిల్లా**
రఘునాథ్ పల్లి మండలం సిపిఐ పార్టీ ఖమ్మం వాహనాలలో పెద్ద ఎత్తునబయలుదేరిన రఘునాథపల్లి మండల సిపిఐ పార్టీ కార్యకర్తలు జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు. మండల కార్యదర్శిలు కావటి యాదగిరి జెండా ఊపి ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో మండల సహక కార్యదర్శి.కందుకూరు మల్లేశం. మండల నాయకులు మడిగంటి సోమయ్య.గుండ్ల మురళి.గందె వెంకటేశ్వర్లు. అంజయ్య.సోమయ్య. సాదం అశోక్.కావటికీర్తిక.గొంగళ్ళ వెంకటయ్య.చాడ ఎల్లయ్య. నాలుక పెల్లి దావీదు. దయాకర్ గొంగల్లా. మహేందర్. శ్రీకాంత్.గణేష్.ప్రవీణ్. సుధాకర్.మహేందర్. ఏలియా.తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఓటర్ జాబితాలో అవకతవకలు

**– మున్సిపల్ అధికారుల తీరుపై బీజేపీ నాయకుడు కమ్మరి శ్రీనివాస్ సంచలన ఆరోపణలు**
**– న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం**
**– నేడు--రేపు న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న కమ్మరి శ్రీనివాస్**





**గజ్వేల్ జనవరి 18, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం బీజేపీ నాయకుడు కమ్మరి శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్ జాబితా తయారీ, వార్డుల విభజన, కొత్త ఓటర్ల నమోదు సవరణల ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని గజ్వేల్--ప్రజ్ఞాపూర్ 6వ వార్డు బీజేపీ నాయకులు కమ్మరి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ నాయకులు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఒత్తిడులకు లోబడి మున్సిపల్ అధికారులు పనిచేస్తూ, తమ ఇష్టానుసారంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన వైఖరి గజ్వేల్--ప్రజ్ఞాపూర్ ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గజ్వేల్--ప్రజ్ఞాపూర్‌లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు బలపడుతున్న తీరు, ప్రతి వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాదరణ పొందుతున్న వాస్తవాన్ని ఓర్చుకోలేని అధికార పార్టీ గత ప్రభుత్వానికి చెందిన కొందరు నాయకులు, బీజేపీపై అణిచివేత ధోరణిని అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల బలోపేతం, సమాన హక్కుల కల్పన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అమానుష్యమని ఆయన తీవ్రంగా ఖండించారు గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్ జాబితా మరియు వార్డుల విభజనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, తుది జాబితా విడుదల చేయడంలో బి.ఎల్.ఓలు మరియు సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఈ అవకతవకలపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి, న్యాయం జరిగే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానని కమ్మరి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీదే విజయం - గోలి సంతోష్

**– 2 వ వార్డు కౌన్సిలర్ బరిలో గోలి మమత సంతోష్**



**గజ్వేల్ జనవరి 18, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా గోలి మమత సంతోష్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నాను నన్ను మీరు ఆదరించి గెలిపించుకుంటే మీకు సేవ చేయడానికి నేను అన్ని విధాలుగా మీకు సహాయ సహకారాలు రెండవ వార్డు అభివృద్ధికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ వెన్నంటే ఉండి మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## మనుషులే కాదు..పెంపుడు శునకం ఎత్తు బంగారం.

**– సమ్మక్క సారక్కకు శునకం ఎత్తు బంగారం మొక్కుబడి.**



**పెద్దపల్లి, జనవరి 18, భారతీయ వెలుగు**
ప్రతీ రెండేళ్లకోసారి కుంభమేళాను తలపించేలా మేడారం సమ్మక్క సారక్క జాతర జరుగడం, భక్తులు లక్షలాదిగా తరలివెళ్ళి ఎత్తు బంగారం, మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. అయితే ఇక్కడ ఒక వింత సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తన పెంపుడు కుక్కను కుటుంబంలో ఒకరిగా చూసుకునే శ్రీమాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు తన ప్రాణ సమానమైన పెంపుడు శునకం ఆరోగ్యం కుదుటపడాలని సమక్క సారక్క అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బంగారంలా భావించే బెల్లం) సమర్పించి మొక్కు తీర్చుకున్నాడు. ఈ విచిత్ర సంఘటన ఆదివారం పెద్దపల్లి పట్టణంలో జరిగింది. కాసర్ల రాజు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు కుక్క భైరవకు గత నెల సుస్తీ చేసింది. తీవ్ర అనారోగ్యంతో ఏమి తినకుండా అస్వస్థకు గురైంది. ఆ సమయంలో అతనికి ఏమి తోచక సమ్మక్క సారక్క దేవతలకు మొక్కుకున్నాడు. కుక్క ఆరోగ్యం కుదుట పడితే జాతర సమయంలో నిలువెత్తు బంగారం సమర్పిస్తానని సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు మొక్కుకున్నాడు. మొక్కిన వెంటనే భైరవకు ఆరోగ్యం కుదుటపడింది. మొక్కు నెరవేరింది కాబట్టే తన కుక్కకు నిలువెత్తు బంగారం సమర్పించానని రాజు తెలిపాడు. మూగ జీవాల పట్ల ఆయనకు ఉన్న ప్రేమ అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఎంఓ కోట మల్లేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, సభ్యులు, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, బండ రాజయ్య, కొమరిశెట్టి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీధర్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గౌడులకు సముచిత స్థానం కల్పించాలి.

**– పెద్దపల్లి గౌడ జేఏసీ నాయకుల డిమాండ్.**




**పెద్దపల్లి, జనవరి 18 భారతీయ వెలుగు**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గౌడ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు బాలసాని వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి 5 వేల నుండి 10 వేల వరకు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా, జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని, ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 3 నుండి 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో గౌడుల ఐక్యత, సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితులు పాల్గొన్నారు.

## చూపు లేని జీవితాలకు అక్షరాల వెలుగు నింపిన మహానుభావుడు లూయీ బ్రేల్

**– లూయీ బ్రేల్ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**
**-- దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**





**కుత్బుల్లాపూర్, జనవరి 18 భారతీయ వెలుగు**
130 -- సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ లూయీ బ్రేల్ భవనంలో నిర్వహించిన లూయీ బ్రేల్ 217వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లూయీ బ్రేల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “చూపు లేని జీవితాలకు అక్షరాల వెలుగు నింపిన మహానుభావుడు లూయీ బ్రేలు అని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక భవనాల ఏర్పాటు, సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా వారి అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో కూడా దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి పథకం, రాయితీ, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ద బ్లైండ్ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ విసి. వీర రాఘవన్, వెల్ఫేర్ అసోసియేషన్ డిసేబుల్డ్ ప్రెసిడెంట్ జి. అంజయ్య, సారా ప్రవీణ్ కుమార్ గౌడ్, లూయీ బ్రేల్ సూరారం అసోసియేషన్ సభ్యులు సత్యం, ఎస్. రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హనుమాన్ టెంపుల్ హుండీ నీ గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం



**గజ్వేల్ జనవరి 18, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో చెరువు కట్ట పైన ఉన్న హనుమాన్ గుడిలోని నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పూజ సామాను హుండీ నీ తీసుకువచ్చి చేరువు కట్ట కింద పడేసి ధ్వంసం చేశారు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి తెగబడ్డారు దీనిపై గతంలో రెండుసార్లు జరిగినదని హిందూ సంఘాల హనుమాన్ భక్తులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పట్టించుకోవాలని భక్తులు మరియు భూపాల్ స్వామి వేడుకుంటున్నారు

# అతిరథి వేడుకలు మొదలయ్యేది అప్పుడే!



మలయాళ కథానాయకులు టొవినో థామస్, బసిల్ జోసెఫ్, వినీత్ శ్రీనివాసన్ కలిసి 'అతిరథి' సినిమాతో తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతున్నారు. అరుణ్ అనిరుధన్ దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. దీన్ని ఓనం పండగ సందర్భంగా తీసుకురాబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది చిత్రబృందం. తాజాగా ఈ చిత్రాన్ని అనుకున్న తేదీ కన్నా ముందుగానే థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకుంది. "వేడుకలు ఇప్పుడు మొదలవుతున్నాయి.. మే 14న బాణసంచా పేలబోతుంది" అనే వ్యాఖ్యను జోడించింది. డా.అనంతు ఎస్, బసిల్ జోసెఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శన రాజేంద్రన్, జరీన్ షిహాబ్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. కాలేజీ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# బాలీవుడ్‌లో మరొకటి?



'పరాశక్తి' సినిమాతో ఈ ఏడాదికి స్వాగతం పలికింది అందాల తార శ్రీలీల. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా అలరిస్తున్న ఈ భామ.. హీరో కార్తిక్ ఆర్యన్‌తో ఓ హిందీ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో బాలీవుడ్ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ధర్మ ప్రొడక్షన్స్ నిర్మాణంలో రూపొందుతున్న చిత్రం 'నాగ్జిల్లా'. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసిందట చిత్రబృందం. ఫాంటసీ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో కూడా కార్తిక్ ఆర్యనే హీరో కావడం విశేషం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే.. శ్రీలీల, కార్తిక్ కాంబినేషన్‌లో ఇది రెండో సినిమా అవుతుందని నిర్మాణ సంస్థ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి తన డ్యాన్స్‌లతో తెరపై మ్యాజిక్ చేసే శ్రీలీల.. కార్తిక్‌తో కలిసి నాగలోకంలో ఎలాంటి హంగామా చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# బాలీవుడ్‌పై రెహమాన్ కామెంట్స్.. స్పందించిన ప్రముఖులు



బాలీవుడ్ గురించి ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ వ్యక్తం చేసిన అభిప్రాయంపై దుమారం రేగుతోంది. దీనిపై ప్రముఖులు స్పందిస్తున్నారు. 'అవి డేంజరస్ కామెంట్స్' అని రచయిత్రి శోభా డే మండిపడగా.. రెహమాన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వడాన్ని తాను నమ్మలేకపోతున్నానని, ఆయన వ్యాఖ్యలను కొందరు అపార్థం చేసుకొని ఉండొచ్చని ప్రముఖ స్క్రీన్ రైటర్ జావేద్ అక్తర్ అన్నారు.
"రెహమాన్‌కు బాలీవుడ్‌లో వర్క్ లేకపోవడానికి కారణం మతం కాదు. ముంబయిలో నాకు తెలిసిన చాలామందికి రెహమాన్‌పై గౌరవం ఉంది. అంతర్జాతీయ ప్రాజెక్టులతో ఆయన బిజీగా ఉంటున్నారని, విదేశాల్లో ఆయన నిర్వహించే ప్రోగ్రామ్స్ ఎక్కువ సమయం తీసుకుంటున్నాయని, అందుకే తమ ప్రాజెక్టులకు ఆయన అందుబాటులో ఉండరేమో అని ఇక్కడ మేకర్స్ అనుకోవచ్చు. పైగా తొలి నుంచి రెహమాన్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్. అందుకే చిన్న నిర్మాతలు ఆయన్ను సంప్రదించలేకపోవచ్చు. కమ్యూనిటీ కారణంగానే ఆయనకు అవకాశాలు తగ్గుతున్నాయనే దాన్ని నేను నమ్మను" అని జావేద్ పేర్కొన్నారు. ఇదే అంశంపై సింగర్ షాన్ మాట్లాడుతూ.. "ఇక్కడ మతపరమైన కోణం ఉందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అదే కారణమైతే.. కొందరు హీరోలు ఇప్పుడు స్టార్ హీరోలుగా ఉండేవారు కాదు కదా" అని అభిప్రాయపడ్డారు.

**రెహమాన్ ఏమన్నారు?**

రెహమాన్ ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో 'బాలీవుడ్‌లో తమిళ్ లేదా మహారాష్ట్రేతరులపై పక్షపాతం ఉంటుందా?' అని ప్రశ్నించగా.. వ్యక్తిగతంగా తానెప్పుడూ ఎలాంటి వివక్షను ఎదుర్కోలేదని తెలిపారు. "ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో 'పవర్ షిఫ్ట్' నెలకొంది. సృజనాత్మకత లేని వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. దీనికి మతపరమైన అంశం ఓ కారణమై ఉండొచ్చు. అది నాకు నేరుగా ఎదురుకాలేదు గానీ.. గుసగుసలు వినిపించాయి. నేను పని కోసం వెతకను. చిత్తశుద్ధి ఉంటే పనే మన వద్దకు వస్తుందని విశ్వసిస్తా" అని రెహమాన్ అన్నారు.



# తిరుమలకు సినీ నిర్మాత బండ్ల గణేశ్ పాదయాత్ర

సినీ నిర్మాత బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నారు. వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు అరెస్టైన సమయంలో మొక్కుకున్న మొక్కును తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈనెల 19న ఉదయం 9 గంటలకు షాద్‌నగర్‌లోని తన నివాసం నుంచి 'సంకల్ప యాత్ర' ప్రారంభిస్తానని బండ్ల గణేశ్ వెల్లడించారు.
"మన నాయకుడు, దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై వేసిన అభాండాలు తొలగిపోవాలని.. జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని మొక్కుకున్నా. ప్రతి తెలుగువాడి ప్రార్థనలతో చంద్రబాబు మళ్లీ అఖండ విజయంతో పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తు తెచ్చుకుంది. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్‌నగర్‌లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను. ఆ శ్రీనివాసుని అనుగ్రహంతో కొండకు చేరి దర్శనం చేసుకుంటాను. ఇది రాజకీయ యాత్ర కాదు. నా మనోవేదన తీర్చిన, నా కోరిక నెరవేర్చిన, నా మాట ఆలకించిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నా మొక్కుబడి చెల్లింపు" అని బండ్ల గణేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంక్రాంతి సినిమాలు..

## వీరికి 'డబుల్ ధమాకా'.. గమనించారా?





ఎప్పటిలాగే ఈ సంక్రాంతికీ పెద్ద హీరోల సినిమాలతోపాటు చిన్న చిత్రాలు విడుదలై, ప్రేక్షకులకు వినోదాన్ని పంచాయి విజయవంతంగా ప్రదర్శితమవుతున్నాయి. కొందరు నటులు, ఓ సంగీత దర్శకుడు వీటిలో రెండ్రెండు సినిమాలకు వర్క్ చేయడం విశేషం. వారెవరంటే..?
జరీనా వహాబ్: 'ది రాజాసాబ్'లో హీరో ప్రభాస్‌కు నానమ్మగా నటించిన ఆమె .. 'మన శంకరవరప్రసాద్ గారు'లో కథానాయకుడు చిరంజీవికి తల్లిగా కనిపించారు.
బుల్లిరాజు: 'సంక్రాంతి వస్తున్నాం'లో నటించిన బాల నటుడు రేవంత్.. బుల్లిరాజు గా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. 'మన శంకరవరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కిన 'అనగనగా ఒక రాజు' లోనూ అతడు నవ్వులు పూయించాడు.
ఈ ముగ్గురు ఇలా: 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' శర్వానంద్ హీరోగా తెరకెక్కిన 'నారీ నారీ నడుమ మురారి'లో సునీల్, సత్య, వెన్నెల కిశోర్‌లు సందడి చేశారు. సత్య 'ది రాజాసాబ్'లోనూ కనిపించారు.
భీమ్స్: 'మన శంకరవరప్రసాద్ గారు', రవితేజ హీరోగా రూపొందిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాలకు మ్యూజిక్ అందించి ప్రేక్షకుల్ని అలరించారు.

# ఆ గౌరవాన్ని అంత తేలికగా తీసుకోలేను!



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు బాలీవుడ్ హీరో విక్రాంత్ మాస్సే. 'ట్వెల్త్ ఫెయిల్' చిత్రానికి గానూ జాతీయ స్థాయిలో నిలిచిన ఈయన.. ఆ గౌరవాన్ని అంత తేలికగా తీసుకోలేనని అంటున్నారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న విక్రాంత్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును గెల్చుకున్న క్షణాల్ని గుర్తుచేసుకున్నారు. "ఇది నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్న కల. 2004లో నేను కెరీర్‌ను ప్రారంభించా. అప్పుడు నటన గురించి నాకేమీ తెలియదు. రోజులు గడుస్తున్నకొద్దీ ఈ కళను నేర్చుకోవడం ప్రారంభించాను. నా జీవితమంతా కెమెరా ముందు గడపాలని తెలుసుకున్నా. ఎందుకంటే కథలు చెప్పడం, ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం నాకు నిజంగా నచ్చిన విషయం. జాతీయ అవార్డు కేవలం ఒక వేడుక లాంటి క్షణం కాదు.. బాధ్యతను గుర్తుచేస్తుంది. గుర్తింపుతో వచ్చే బరువు ఇది. ప్రతి నటుడు తన సినిమాను ప్రశంసించాలని కలలు కంటాడు. ఆ కల నిజమైనప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. అలాగే మీరు మరింత కష్టపడి మెరుగ్గా పని చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుంది" అని అన్నారు విక్రాంత్ మాస్సే.

# ధనుష్ కొత్త సినిమా..

## రూ.84 కోట్ల నష్టపరిహారం కోరిన ఇరోస్



ధనుష్ కృతి సనన్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తేరే ఇష్క్ మే' తెలుగులో అమరకావ్యం). గతేడాది నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రానికి చిక్కులు ఎదురయ్యాయి. గతంలో తాము నిర్మించిన హిట్ మూవీ 'రాంఝనా' కు సీక్వెల్ అని 'తేరే ఇష్క్ మే'ను ప్రచారం చేశారని, దానికి తమ అనుమతి తీసుకోలేదని ఇరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆరోపించింది. ఈ మేరకు బాంబే హైకోర్టును ఆశ్రయించింది. నిర్మాణ సంస్థ 'కలర్ ఎల్లో', దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని, తమ ప్రతిష్ఠను దెబ్బ తీశారని, అందుకుగానూ రూ.84 కోట్లు నష్టపరిహారంగా ఇప్పించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. 'రాంఝనా'లోని కొన్ని పాత్రలు 'తేరే ఇష్క్ మే'లో కొనసాగాయని పేర్కొంది.
'రాంఝనా' కూడా ధనుష్- ఆనంద్ ఎల్. రాయ్ కాంబినేషన్‌లో రూపొందిందే. 2013లో విడుదలై హిట్ అందుకున్న ఈ మూవీ గతేడాది రీ-రిలీజ్ అయింది. విషాదాంతం ఉన్న ముగింపును భిన్నంగా మార్పు చేసి సినిమా ఆత్మనే దెబ్బతీశారంటూ రీ-రిలీజ్ అనంతరం ఇరోస్‌పై ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాము ధనుష్ టీమ్ నేరుగా సంప్రదించామని, విడుదలకు ముందు వారు అభ్యంతరం తెలపలేదంటూ అప్పుడు ఇరోస్ చెప్పడం గమనార్హం.

# 'తుడరుమ్' దర్శకుడితో మరోసారి?



గతేడాది 'తుడరుమ్' సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్. దర్శకుడు తరుణ్ మూర్తి తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన ట్యాక్సీ డ్రైవర్‌గా కనిపించి సినీప్రియుల్ని ఆకట్టుకున్నారు. తాజాగా మోహన్‌లాల్ తన రాబోయే ప్రాజెక్టు కోసం మరోసారి తరుణ్ మూర్తితో చేతులు కలిపినట్లు తెలుస్తోంది. 'ఎల్365' (వర్కింగ్ టైటిల్) పేరుతో దీన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెల 23న చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని, ఇప్పుడు రాబోయే చిత్రాన్ని మునుపటి కన్నా భారీగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మోహన్‌లాల్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన 'దృశ్యం 3', 'పేట్రియాట్' లాంటి సినిమా చిత్రీకరణలతో బిజీగా ఉన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131